జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 88 విశాఖపట్నం సోమవారం 05 డిసెంబరు 2022 8 పేజీలు వెల : 5.00



MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా) సహకారంతో బహుజన రాజ్యాధికారం సాధిద్దాం

శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి


# ఏపీ ఎన్నో ప్రతిష్ఠలకు నెలవు

## రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ఎన్నో ప్రతిష్ఠలకు నెలవు అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. తెలుగు భాష, సాహిత్యం దేశ ప్రజలందరికీ సుపరిచితమని.. 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని కొనియాడారు. ఎపి పర్యటనకు వచ్చిన రాష్ట్రపతికి పోరంకిలో రాష్ట్ర ప్రభుత్వం పౌర సన్మానం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని.. భగవంతుడు తన ప్రార్థనను తప్పక నెరవేరుస్తాడన్నారు. అల్లూరి సీతారామరాజు, గురజాడ అప్పారావు, కవయిత్రి మొల్ల, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ తదితరుల పేర్లను ఆమె ప్రస్తావించారు. గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి నదులు రాష్ట్రాన్ని పునీతం




చేశాయన్నారు. నాగార్జున కొండ, అమరావతి ఆధ్యాత్మిక కేంద్రాలకుగా విలసిల్లుతున్నాయని కొనియాడారు. అందరి అభిమానానికి రాష్ట్రపతి ధన్యవాదాలు తెలిపారు.సీఎం జగన్ మాట్లాడుతూ..దేశచరిత్రలో తొలిసారిగా ఓ గిరిజన మహిళ రాష్ట్రపతి పదవి చేపట్టడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని అన్నారు. రాష్ట్రపతి పదవిలో తొలిసారి రాష్ట్రానికి వచ్చిన ద్రౌపదీ ముర్మును గౌరవించుకోవడం మనందరి బాధ్యతగా భావించి పౌర సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సామాజిక వేత్తగా, ప్రజాస్వామ్యవాదిగా అణగారిన వర్గాల ప్రజల కోసం ఆమె కఅషి చేశారని కొనియాడారు. జీవితంలో ద్రౌపదీ ముర్ము పడిన కష్టాలు.. వాటిని చిరునవ్వుతో స్వీకరించి ముందుకు సాగిన తీరు దేశంలోని ప్రతి మహిళకూ ఆదర్శమన్నారు. నిష్కళంకమైన రాజకీయ జీవితం, ఎదిగిన తీరు మహిళలకు స్ఫూర్తిదాయకమని జగన్ అన్నారు. పోరంకిలో పౌరసన్మాన కార్యక్రమం అనంతరం విజయవాడలోని రాజ్‌భవన్‌కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేరుకున్నారు. అక్కడ రాష్ట్రపతిని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సీఎం జగన్ స్వాగతం పలికారు. రాష్ట్రపతి గౌరవార్థం గవర్నర్ అధికారిక విందు ఇచ్చారు. ఈ విందులో సీఎంతో పాటు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, హైకోర్టు సీజే జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా పౌరసన్మానం చేసిన ఏపీ సర్కార్..



రాష్ట్రపతిగా తొలిసారి ఏపీకి వచ్చిన ద్రౌపది ముర్ముకు ఏపీ ప్రభుత్వం ఘనంగా పౌర సన్మానం చేసింది. పోరంకిలో గవర్నర్ బిష్వభూషన్ హరిచందన్.. సీఎం జగన్ ఆమెకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ద్రౌపది ముర్ము.. తిరుమల శ్రీవారు కొలువైన ఈ నేలకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని.. అన్ని భాషల్లోకెల్లా తెలుగు శ్రేష్ఠమైనదంటూ కొనియాడారు. సాదర స్వాగతానికి, తెలుగు ప్రజల అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారామె.

### రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన గవర్నర్ విశ్వభూషణ్-సిఎం జగన్



రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ద్రౌపది ముర్ము తొలిసారిగా ఎపిలో పర్యటిస్తున్నారు. ఆదివారం ఉదయం విజయవాడ గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాష్ట్రపతి ... పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. గవర్నర్ విశ్వభూషణ్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికారు.

# జీ20 సదస్సు ఏర్పాట్లపై నేడు అఖిలపక్ష సమావేశం..

## హాజరుకానున్న ప్రధాని మోడీ సహా 40 పార్టీల నేతలు..





ఢిల్లీ: భారత్‌లో వచ్చే ఏడాది సెప్టెంబరులో జరగనున్న జీ-20 సదస్సు కోసం కేంద్రం ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించింది. జీ20 2023 సదస్సునకు సంబంధించి లోగో, వెబ్‌సైట్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల ప్రారంభించిన విషయం తెలిసిందే. జీ20 2023 సదస్సుకు సంబంధించి ఇప్పటికే.. ఇండోనేషియా నుంచి అధ్యక్ష బాధ్యతలను స్వీకరించిన భారత్.. దానిని విజయవంతం చేసేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ఈ క్రమంలో జీ-20 సదస్సుకు సంబంధించి సలహాలు, సూచనలు, చర్చలు, వ్యూహాలను ఖరారు చేసేందుకు కేంద్రం.. సోమవారం అఖిలపక్ష సమావేశాకి పిలుపునిచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరయ్యే ఈ సమావేశానికి దాదాపు 40 పార్టీల అధ్యక్షులను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ఆహ్వానించారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగే ఈ సమావేశానికి విదేశాంగ మంత్రి జైశంకర్ కూడా హాజరయ్యే అవకాశముంది.కాగా.. భారతదేశం అధికారికంగా డిసెంబర్ 1న జి-20 అధ్యక్ష బాధ్యతలను స్వీకరించింది. ఇండోనేషియా బాలీలో ఇటీవల జరిగిన జీ20 శిఖరాగ్ర సమావేశం ముగింపు కార్యక్రమంలో ప్రధాని మోడీ.. ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో నుంచి అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు. జీ20 అధ్యక్ష బాధ్యతను స్వీకరించడం ప్రతి భారతీయ పౌరుడికి గర్వకారణమని ఇటీవల లోగో విడుదల సందర్భంగా ప్రధాని మోడీ పేర్కొన్నారు. వచ్చే ఏడాది సెప్టెంబర్ 9, 10 తేదీల్లో ఢిల్లీలో జి-20 సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో సదస్సు నిర్వహణపై దేశంలోని పలు ప్రాంతాల్లో కేంద్రం సమావేశాలు ఏర్పాటు చేయనుంది. హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా 200 సమావేశాలను నిర్వహించి పలు సలహాలు, సూచనలను కేంద్రం స్వీకరించనుంది. ఈ శిఖరాగ్ర సమావేశానికి పలు దేశాల దేశాధినేతలు లేదా ప్రతినిధులు హాజరుకానున్నారు.కాగా.. జీ-20 సదస్సు సన్నాహక సమావేశానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మమతా బెనర్జీ సైతం హాజరుకానున్నారు. ఆదివారం సాయంత్రం ఆమె ఢిల్లీకి చేరుకోనున్నారు. అయితే తాను పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా కాకుండా, తృణమూల్ కాంగ్రెస్ చైర్‌పర్సన్ హోదాలో ఈ అఖిలపక్ష సమావేశంలో పాల్గొంటానని మమత వెల్లడించారు. జీ-20 లేదా.. 'గ్రూప్ ఆఫ్ 20' అనేది ప్రపంచంలోని ప్రధాన అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల అంతర్గత ఉమ్మడి వేదిక. ఈ జీ20 లో ఇండియా, అమెరికా, రష్యా, చైనా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మెక్సికో, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యూకే, యూరోపియన్ యూనియన్ (ఈయూ) సభ్యదేశాలుగా ఉన్నాయి.

## ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

# స్కామ్‌పై ఈడీ ఫోకస్..

### మొత్తం 26 మందికి నోటీసులు..

అమరావతి: గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్కామ్‌పై ఈడీ దూకుడు పెంచిది. తాజాగా 26 మందికి నోటీసులు జారీ చేశారు. ఇందులో మొత్తం 234 కోట్ల నిధుల మళ్లింపు పై ఈడీ కేసు నమోదు చేసింది. పూణెకి చెందిన పలు సెల్ కంపెనీలను క్రియేట్ చేసి వాటి ద్వారా నిధులు మళ్లింపు జరిగినట్టు ఈడీ తేల్చింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గంటా సుబ్బారావుతో పాటు మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణకు నోటీసులు ఇచ్చింది ఈడీ.



వీరితోపాటు ఓఎస్‌డీ నిమ్మగడ్డ కృష్ణ ప్రసాదర్‌కు నోటీసులు జారీ చేసింది. హైదరాబాదులోని ఈడీ ఆఫీసులో విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొంది.

**అసలు ఏం జరిగిందంటే..**

2014 నాటి ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో విచారణ వేగవంతం చేసింది. అప్పటి ప్రభుత్వంలో చోటు చేసుకున్న ఏపీ స్టేట్ స్కిల్ డెవలవ్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణంలో సీఐడీ విచారణ చేపట్టిన ఈ కేసులో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో సిఎ విపిన్‌కుమార్ శర్మ, అతని భార్య నీలం శర్మలను ఢిల్లీ లో అరెస్ట్ చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌లో 234 కోట్లు స్కామ్ జరిగినట్లు దర్యాప్తులో తేల్చారు. మరోవైపు అక్రమ తప్పులపై అప్పట్లో నిజం ఒప్పుకున్నారు(మిగతా 2లో..)

# బటన్లు నొక్కడం తప్ప చేసేందేమీ లేదు..

### జగన్ ప్రభుత్వ పాలనపై జీవీఎల్ కౌంటర్..

విజయవాడ:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిపై బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహరావు తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. బటన్లు నొక్కడం తప్ప చేసిందేమీ లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ, టీడీపీ వల్ల రాష్ట్రం అభివృద్ధి జరగలేదన్న జీవీఎల్.. బీజేపీ అధికారంలోకి వస్తేనే ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో పరిపూర్ణ అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఒంగోలు లో మాట్లాడిన ఆయన.. కేవలం ప్రకాశం జిల్లాకు మాత్రమే కాదని, ఆంధ్ర, రాయలసీమ జిల్లాలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రకాశం, చిత్తూరు జిల్లాలకు కేంద్రం పదేళ్ల క్రితమే నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్(నిమ్జ్) ప్రకటించిన విషయాన్ని జీవీఎల్ గుర్తు చేశారు. (మిగతా 6లో..)




మాస్టర్ కీ TV

అసెంబ్లీ నియోజకవర్గాల

తెలంగాణ కంటెంట్ ఓనర్స్

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ,కొన్ని వర్గాలు, కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన , మూడవ ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలు ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే అభ్యుదయవాదులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా

"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు

అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్నేహ గ్రూప్ ఆచరిస్తుంది.

స్నేహ గ్రూప్ ఆధ్వర్యంలో మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్) ను ,అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రిక 100 సంవత్సరములు ,స్నేహ క్లబ్ 20 సంవత్సరములు సందర్భంగా కేబుల్ ఛానల్ గా ప్రారంభించడం జరిగింది.

బహుజనులు వంద కోట్ల పెట్టుబడి పెట్టి ఛానల్ పెట్టలేరు. కాబట్టి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని 294 అసెంబ్లీ నియోజకవర్గాలలో 294 వ్యక్తులను గాని / సమూహాలను గాని చానల్ ఓనరుగా నియమిస్తూ వారి పెట్టుబడికి నష్టం లేకుండా ,ఆయా నియోజకవర్గాలలో నిజమైన ఓనరుగా హక్కులను ఇస్తున్నాము .

ఈ దిగువ తెలిపిన వ్యక్తులకు /సమూహాలకు నియోజకవర్గ ఓనర్లుగా గా నియమించి హక్కును ఇవ్వడం జరిగింది.

| S.No. | Name of the Content Owner | Contact No. | Name of the Constituency |
| --- | --- | --- | --- |
| 1 | N.KOTESHWARA RAO | 9440053858 | MALKAJGIRI ASSEMBLY CONSTITUENCY |
| 2 | G.KENNY BOB | 9490804553 | GOSHAMAHAL ASSEMBLY CONSTITUENCY |
| 3 | B PRABHAKAR | 9347970131 | CHEVELLA ASSEMBLY CONSTITUENCY |
| 4 | AREPALLY RAJENDER | 9440918371 | MANUKONDA ASSEMBLY CONSTITUENCY |
| 5 | N.SATYANARAYANA | 9440956600 | MEDCHAL ASSEMBLY CONSTITUENCY |
| 6 | M.PADMA SARMA | 9440000229 | UPPAL ASSEMBLY CONSTITUENCY |
| 7 | PROF.R.SHYAM SUNDER | 9949979835 | NALAGONDA ASSEMBLY CONSTITUENCY |
| 8 | G.RAMESH | 8332974330 | KOTHAGUDAM ASSEMBLY CONSTITUENCY |
| 9 | KUSUMA BHOGARAJU | 9347350692 | SERLINGAMPALLI ASSEMBLY CONSTITUENCY |
| 10 | G.KENNY BOB | 9490804553 | KARAWAAN ASSEMBLY CONSTITUENCY |

# చీరాల నుండి ఎ.పి.టెక్ 2022కు ర్యాలీగా తరలి వెళ్లిన అధికారులు, రైతులు, నాయకులు






చీరాల, డిసెంబర్ 04, ప్రజాపాలన : గుంటూరు లాం లోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవ సాయ విశ్వవిద్యాలయంలో, ఆధునిక వ్యవసాయ సాంకేతికత లపై సదస్సు మరియు ప్రదర్శన, ఏపీ టెక్ 2022 కు, వ్యవసాయ సలహా మండలి (ఆర్.బి.కె) చైర్మన్ కావూరి రమణారెడ్డి ఆధ్వ ర్యంలో, ఏవో సుమతి పర్యవేక్షణలో, చీరాల మండల రైతులు, అధికారులు తరలి వెళ్లారు. వ్యవసాయ పరికరాలు, పంట సాగు చేయు విధా నము, వ్యవసాయ పనిముట్లు, పరికరాల స్టాల్స్ ను చూయించి, వాటి ఉ పయోగాలను అధికారులతో కలిసి రైతులకు వివరించారు. తక్కువ దిగుబడి తో, అధిక లాభం పొందేందుకు, పంట సాగులో, ఉ పయోగకరమైన అత్యాధునిక పద్ధతులను వివరించేందుకు, పంటల సమస్యలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, తెలియజేసేందుకు ప్రదర్శన ఏర్పాటు చేశారని, ఆర్ బి కే చైర్మన్ రమణారెడ్డి తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యం గా, ప్రభుత్వం పలుపథకాలను ప్రవేశపెట్టిందని, పంటల సాగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, రైతులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు, చిత్ర రూపంలో వివరంగా తెలియజేస్తూ, ప్రదర్శన ఏర్పాటు చేశారన్నారు.

రైతుల శ్రేయస్సు కోసం, వారు ఆర్థికంగా నిలద్రొక్కుకునేందుకు, ప్రభుత్వం చేస్తున్న కృషి, ముఖ్యమంత్రి జగన్ ఆలోచన లకు అనుగుణంగా, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్‌బాబు చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి జగన్,ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ లు, చీరాల ప్రాంత రైతులసంక్షేమానికి, చేపట్టిన చర్యలను వివరించారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్ర వేత్తలు, అనుభవజ్ఞులు, అధికారులు, రైతులకు అధిక దిగుబడి సాధించే విధానాన్ని వివరిస్తారన్నారు. తొలుత రైతులు, అధికారులతో, కలిసి వీధుల్లో ర్యాలీ నిర్వహించి,కార్యక్రమాన్ని చైర్మన్ రమణారెడ్డి జెండా ఊపి,ప్రారంభించిన అనంతరం, బస్ లో గుంటూరు తరలివెల్లారు. కార్యక్రమంలో చైర్మన్ రమణారెడ్డితో పాటు,మండలవ్యవసాయశాఖఅధికారిణి సుమతి,అధికారులు, వ్యవసాయ సలహామండలి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త రాజకీయాలలో సంచలనం ఎన్టీఆర్

## తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం.ఎం. కొండయ్య



చీరాల, డిసెంబర్ 04, ప్రజాపాలన : సినీ ప్రపంచంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు, అభిమాన,ఆప్యాయతలు పంచిన అభిమానులకు, మంచి చేయాలనే సదుద్దేశంతో, తెలుగుదేశం పార్టీని స్థాపించి దేశవ్యాప్త రాజకీయాలలో, సంచలన సృష్టించి, కేంద్రంలో కీలక పాత్ర పోషిం చే స్థాయికి ఎదిగిన ఘనత స్వర్గీయ ఎన్.టి.రామారావు దేనని, తెలుగుదేశంపార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య అన్నారు. చీరాల నందమూరి అభిమాన సంఘం ఆధ్వర్యంలో, మే 2022 నుంచి, ప్రతి నెల వార్షికంగా నిర్వహిస్తున్న యన్టీఆర్ శత జయంతి మహోత్సవ వేడుకలలో భాగంగా, చీరాల మహిళామండలి ప్రాంగణంలో ఉన్న వృద్ధ మహిళా ఆశ్రమం నందు, ముఖ్య అతిథిగా హాజరైన యం. యం. కొండయ్య చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జి యం. యం. కొండయ్య మాట్లాడుతూ, నందమూరి అభిమాన సంఘ సామాజిక సేవలు ప్రశంసనీయమని, సేవా కార్యక్రమాల నిర్వహణ అభినందనీయమని, నంద మూరి అభిమానుల సేవలు స్ఫూర్తిదాయక మన్నారు. అత్యంత ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవ వేడుకలను నందమూరి అభిమాన సంఘం వారు నిర్వహించారు. సినీ వినీలాకాశంలో ధృవ తార గా వెలిగి, తనను ఆ స్థాయికి చేర్చిన ప్రజలకు, మంచి చేయాలనే ఉద్దేశంతో, తెలుగుదేశం పార్టీ స్థాపించి, దేశ వ్యాప్త రాజకీయాలలో, సంచ లనం సృష్టించి, కేంద్రంలో సైతం కీలక పాత్ర పోషించి, మంచి పరిపాలన చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందన్నారు. అటువంటి మహనీయు ని జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషాన్ని కలిగిస్తుందని, నందమూరి అభిమాన సంఘాన్ని అభినందిస్తూ, మరిన్ని కార్యక్రమాలకి,తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, కొండయ్య హామీ ఇచ్చారు. నందమూరి అభిమా న సంఘం ప్రతినిధులు మాట్లా డుతూ, నిత్యం ఎంతో బిజీగా ఉండే టిడిపి చీరాల ఇంచార్జ్ ఎం ఎం కొండయ్య ఎన్టీఆర్ శతజయంతి వేడుకలకు రావాలని, ఆహ్వానం పలికిన వెంటనే స్పందించి, ముఖ్యమైన కార్యక్రమాలను సైతం వాయిదా వేసుకుని హాజరు కావడం పట్ల, నందమూరి అభిమాన సంఘం తరపున, టిడిపి ఇంచార్జి యం.యం కొండయ్య కి, సంఘ ప్రతినిధులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యే ఏలూరి ప్రజాసేవ




పర్చూరు, డిసెంబర్ 04, ప్రజాపాలన : రాజకీయాలకతీతంగా ప్రజాసేవ లక్ష్యంగా, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం పర్చూరు మండలం చెరుకూరు గ్రామంలో ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్స్ ఆధ్వర్యంలో,శంకర్ కంటి ఆసుపత్రి, అంధత్వనివారణ సంస్థ సౌజన్యంతో,ఉచిత మెగా కంటి వైద్యశిబిరం నిర్వహించారు. తొలుత స్వర్గీయ నందమూరి తారకరామారావు, స్వర్గీయ ఏలూరు నాగేశ్వర రావుల చిత్రపటాలకి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఉషారాణి, మండల పార్టీ అధ్యక్షులు షేక్ షంషుద్దీన్, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి షేక్ జమాలుద్దీన్, మాజీ మండలా ధ్యక్షుడు మానం హరిబాబు, మామిడిపాక ప్రసాద్ ప్రసాద్ ,దాసరి రామకృష్ణ లు ప్రసంగించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో, గత 15 ఏళ్లుగా ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబి రాలు నిర్విస్తున్నారని పేర్కొన్నారు. లక్ష మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం లక్ష్యంగా, దీక్షబూని నిరంతరం క్యాంపులో నిర్వహిస్తున్న తీరు అభినందనీ యమన్నారు. తనకున్న దానిలో సమాజ శ్రేయస్సుకు, కొంత కేటాయిస్తూ ప్రజానేతగా ఎదిగారన్నారు. అనునిత్యం ప్రజల క్షేమం కోసం, సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏలూరి ప్రజల గుండె ల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన ఏలూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో చెరుకూరులో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి మొత్తం 530 మంది హాజరు కాగా 225 మందికి కంటి శస్త్ర చికిత్సలకు వైద్యులు రిఫర్ చేశారు. వైద్య శిబిరానికి వచ్చినవారికి ఏలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు ప్రత్యేక షామియనాలు వేశారు. పురుషులకు మహిళలకు వేరువేరుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. హాజరైన వారికి బీపీ, రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మక్కెన శేఖర్ బాబు, కామేపల్లి హరిబాబు, మైనారిటీ సెల్ నాయకులు హుస్సేన్, ఎంపిటిసి పుల్లెల పద్మావతి, పర్చూరు నగర అధ్యక్షుడు అగ్ని గుండాల వెంకటకృష్ణ , నాయకులు ఆదినారాయణ ,అబుబాకర్, కోమ్మనబోయిన నాగేశ్వరరావు, ఎర్రాకుల శ్రీనివాసరావు, సమేలు, చందర్ రావు, నాగరాజు, బషీర్ ,కట్టా రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఓ.బి.సి లకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు కల్పించాలి: బిసిఇఎఫ్ డిమాండ్





గుంటూరు: కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు ఓ.బి.సి లకు ప్రమోషన్ లో రిజర్వేషన్ ను కల్పించాలనీ గుంటూరు లో జరిగిన బి.సి. ఎంప్లాయుష్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ యం.వి.ప్రసాద్, గౌరవ అధ్యక్షుడు శ్రీ పి.వి రమణయ్య గార్లు డిమాండ్ చేసినట్లు గుంటూరు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మేకల సుబ్బారావు,శివనాగేశ్వరావు లు తెలిపారు. ఆదివారంనాడు పాత గుంటూరు యాదవ హైస్కూల్ ఆవరణంలోని నాయు బ్రహ్మణ కళ్యాణ మండపం లో బి.సి ఎంప్లాయుష్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశం ను రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ గుంటుపల్లి శివపూర్ణయ్య అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ బిసిఇఎఫ్ జిల్లా కార్యవర్గ కమిటీ లు ఈ నెల చివరికి పూర్తి చేయాలనీ నాయుకులను కోరారు. వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ యం.వి.ప్రసాద్ మాట్లాడుతూ బి.సి పార్టీ లకు బ్యాక్ కాదు, బ్యాక్ బోన్ లని గుర్తించాలనీ కోరారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శ్రీ పి.వి.రమణయ్య గారు మాట్లాడుతూ బి.సి.లకు జనాబా కు తగిన స్థాయిలో44% రిజర్వేషన్ లు కల్పించాలనీ ఈ నెల 7న జరిగే వై.సి.పి బి.సి సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని రాష్ట్ర కార్యవర్గం లో తీర్మానం చేయుంచారు. సలహా మండలి చైర్మన్ శ్రీ సాదం సత్యనారాయణ మాట్లాడుతూ వై.యస్.ఆర్.ప్రభుత్వం బి.సి ఉద్యోగుల ,బి.సి లకు పెద్ద పీట వేయాలనీ కోరారు. రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బట్టా భాస్కర్ మాట్లాడుతూ బి.సి ఉద్యోగుల కు ప్రవేటు రంగంలో కూడ రిజర్వేషన్ లుకల్పించాలనీ తీర్మానం ప్రతిపాదన చేసారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీ పి.కుమార్ యాదవ్ మాట్లాడుతూ బి.సి ఉద్యోగులకు పని చేసే చోట రక్షణ కోరకు ఒక చట్టం తేవాలనీ కోరారు. రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి శ్రీ కట్టెబోయిన నరసింహారావు మాట్లాడుతూ బి.సి పనిచేసే చోట లెజెండ్ అదికారులను, నియమించి బి.సి ఉద్యోగుల కు రక్షణ కల్పించాలనీ కోరారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ బి.సి ఉద్యోగులు,ఉపాద్యాయులకు ప్రత్యేక సంఘాలు ఉండాలనీ పిలుపునిచ్చారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ రాజవరపు సాంబయ్య గారు మాట్లాడుతూ బిసిఇఎఫ్ జిల్లా కమిటీలు,నియోజకవర్గం కమిటీలు కూడ పూర్తి చేయాలనీ కోరారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీ వరికల్లు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బి.సి జనగణన కు చేపట్టాలనీ కోరారు. గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ శివనాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలే బి.పి.మండల్ విగ్రహాలు ఏర్పాటు చేయాలనీ కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ మస్తాన్ వలి మాట్లాడుతూ బి.సి ఉద్యోగులు ప్రతి నెల 30వ తేదేన ఐకాన్ దినంగా జరపాలనీ కోరారు.సీనియర్ ఉపాద్యాయ నాయుకులు, వ్యాపా ప్రధాన కార్యదర్శి, శ్రీ వి.వి.శ్రీనివాసరావు,అదనపు ప్రదాన కార్యదర్శి ఆరాధ్యుల సాంబశివరావు లు మాట్లాడుతూ బి.సి నాయుకుల ఆదర్శలను మనం ఎల్లప్పుడూ పాటించాలనీ పిలుపునిచ్చారు.రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ శ్రీ బాస్కర్ గౌడ్ మాట్లాడుతూ బి.సి ఉద్యోగులు ప్రతి వారం ,ఏదోక నియోజకవర్గంలో సమావేశం లు నిర్వహించాలనీ హితవు పలికారు.జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీ తోట కోటేశ్వరరావు మాట్లాడుతూ బి.సి విద్యార్థులు కు పోటీ పరీక్ష లో మంచి శిక్షణ ఇచ్చి,వారు జీవితం నిలతొక్కునే విధంగా బిసి.ఎంప్లాయుష్ ఫెడరేషన్ శిక్షణ కేంద్రాలు ను ఏర్పాటు ,ఈ విషయం లో నా సహాకారం ఉ ఒంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ ఆచారి గారు మాట్లాడుతూ బి.సిలలో ఐక్యత కోరకు సంఘాలు పాటు పడాలనీ కోరారు.ఈ సమావేశం లో వివిద జిల్లా ల నుండి వచ్చిన అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. బి.సి నాయుకులు, శ్రీ దేవ ప్రసాద్ గారు,శ్రీ సాయి గారు తదితరులు పాల్గొన్నారు. మేకల సుబ్బారావు ,శ్రీ శివనాగేశ్వరావు అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి. బి.సి ఎంప్లాయుష్ ఫెడరేషన్ గుంటూరు


## ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

# స్కామ్‌పై ఈడీ ఫోకస్..

(మొదటి పేజీ తరువాయి)

పూణేకు చెందిన కంపెనీ ప్రతినిధులు.2017లో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్‌టి ఇంటెలిజెన్స్ యూనిట్, పూణే, డిజైన్‌టెక్‌పై వివిధ షెల్ కంపెనీల ద్వారా నకిలీ బిల్లులను సమర్పించినందుకు కేసు నమోదు చేయడంతో మొత్తం విషయం వెలుగులోకి వచ్చింది. నకిలీ ఇన్‌వాయిస్‌లను పెంచడం ద్వారా ఆ మొత్తాన్ని ఇతర అనుబంధ షెల్ కంపెనీలకు మళ్లించారు. %ూ×జువీజుచీూ% నిర్వహించిన అంతర్గత విచారణలో కూడా, ఏపీఎస్ఎస్‌డీసీ నుంచి నిధులను డిజైన్‌టెక్ ద్వారా ఒక పీవీఎస్‌పీ ఐటీ స్కిల్స్‌కు సబ్‌కాంట్రాక్ట్ ఇచ్చి, ఆపై ఇతర కంపెనీలకు ఎటువంటి సేవలను అందించకుండా, వస్తువులను సరఫరా చేయకుండా మళ్లించినట్లు నిర్ధారించారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అప్పట్లోనే 26 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు సీఐడీ అధికారులు. మాజీ స్పెషల్ సెక్రటరీ గంటా సుబ్బారావు, మాజీ ఐఏఎస్ అధికారి లక్ష్మీనారాయణ, ఓఎస్టీ నిమ్మగడ్డ వెంకట కృష్ణపైనా కేసు నమోదు చేసినట్లు సీఐడీ అధికారులు తెలిపారు. పుణేకు చెందిన డిజైన్ టెక్ సిస్టం, పాత్రిక్ సర్వీస్, ఐటీ స్మిత్ సొల్యూషన్స్, వెబ్ సర్వీస్లపైనా కేసులు నమోదు చేశారు. ఢిల్లీ, పుణేలకు చెందిన కంపెనీ డైరెక్టర్లపైనా కేసు నమోదు చేశారు. ప్రస్తుతం షెల్ కంపెనీలకు నిధుల మళ్లింపు వ్యవహారం బయటకు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. అప్పట్లో నిందితులుగా ఉన్న 26 మందికి తాజాగా నోటీసులు జారీ చేసింది.స్కిల్ డెవలప్మెంట్లో అక్రమాలు జరిగినట్లు ఫోరెన్సిక్ ఆడిట్ గుర్తించింది. ఫోరెన్సిక్ ఆడిట్ ఆధారంగా కేసు నమోదైంది. కోట్ల రూపాయల అక్రమాలు జరిగాయి. నిరుద్యోగులకు శిక్షణ పేరుతో నిధులు మళ్లించినట్లుగా పేర్కొన్నారు. ప్రైవేట్ కంపెనీలతో కలిసి నిధులు మళ్లించినట్లు గుర్తించారు. అప్పట్లో మాజీ ఐఏఎస్ లక్ష్మీనారాయణ ఇంట్లో సోదాలు పూర్తి చేశారు.స్కిల్ డెవలప్‌మెంట్‌కు 234 కోట్ల విలువైన సాఫ్ట్‌వేర్ ఇచ్చినట్లు డిజైన్ టెక్. పుణే జీఎస్టీ సోదాల్లో సాఫ్ట్‌వేర్ మోసం వెలుగు చూసింది. స్కిల్ డెవలప్మెంట్‌కు ఎలాంటి సాఫ్ట్వేర్ ఇవ్వలేదని నిర్ధారించారు. కేవలం 4 కంపెనీలు ఏర్పాటు చేసి నిధులు మళ్లించినట్లు ఆరోపణలు వచ్చాయి.

# జేసీ..కి కొంచెం ఇష్టం.. కొంచెం కష్టం





అనంతపురం, డిసెంబర్ 4, :తెలుగుదేశం పార్టీలో బాగా యాక్టివ్ గా ఎవరున్నారన్నారంటే.. జేసీ కుటుంబమనే విషయాన్ని అధినేత చంద్రబాబు సయితం అంగీకరిస్తారు. వైసీపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే జేసీ బ్రదర్స్ యాక్టివ్ గా ఉన్నారు. పార్టీ కోసమో? లేదా తమ వ్యక్తిగత ప్రతిష్టను నిలుపుకోవడం కోసమో అన్నది పక్కన పెడితే తాడిపత్రిలో మాత్రం జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతల చేపట్టిన మరుసటి రోజు నుంచే అక్కడ టీడీపీ జెండా కనపడుతూనే ఉంది. తాడిపత్రిలో తమ ఆధిపత్యం నిలబెట్టుకోవడం కోసం పచ్చ జెండాను పట్టుకుని ఉండవచ్చు. కానీ వచ్చే ఎన్నికల్లో జేసీ కుటుంబానికి కొంత ఇష్టం కలిగించే, మరికొంత నష్టం కలగించే నిర్ణయాలను చంద్రబాబు తీసుకున్నట్లు తెలియవచ్చింది.. పసుపు జెండా ఎగరేసి... అంతెందుకు.. రాష్ట్రమంతటా మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ హవా వీస్తే ఒక్క తాడిపత్రిలో మాత్రం టీడీపీ జెండా ఎగిరింది. అదీ జేసీ బ్రదర్స్ మూలంగానే. జేసీ బ్రదర్స్ పార్టీ కార్యక్రమాలకు కూడా పెద్దగా హాజరు కారు. చంద్రబాబుతో నిత్యం టచ్ లో ఉండరు. ఎందుకంటే ఎన్నికల్లో టిక్కెట్ కోసం వెంపర్లాడాల్సిన పని వారికి లేదు. వారినే పిలిచి టిక్కెట్ ఇచ్చేంత శక్తి ఆ కుటుంబానికి ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. అందుకే వారు పార్టీ హైకమాండ్ ను కూడా పెద్దగా పట్టించుకోరు. వారి పనల్లా తమ నియోజకవర్గంలో సొంత డబ్బులు వెచ్చించి అయినా తమ అనుచరులను కాపాడుకోవాలి. ఇప్పుడు కుటుంబంలో ఒకే టిక్కెట్ అనే విధానం కూడా జేసీ కుటుంబానికి వర్తించకపోవచ్చు. అలాగే నలభై శాతం యువతకే టిక్కెట్ల నినాదం కూడా తాడిపత్రిలో వినిపించకపోవచ్చు. పార్టీలో కొత్తగా వినిపిస్తున్న అంశం ఏంటంటే.. వచ్చే ఎన్నికలలో తాడిపత్రి నుంచి తిరిగి జేసీ ప్రభాకర్ రెడ్డిని పోటీ చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. జేసీ అస్మిత్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంచాలని కోరినట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. జేసీ ప్రభాకర్ రెడ్డి అయితేనే గెలుపు ఖాయమని చంద్రబాబు ముందు నివేదికలు స్పష్టం చేస్తున్నాయంటున్నారు.

## యువ నేస్తం ఆధ్వర్యంలో గిరిజన పిల్లలకు సాయంత్రం పూట బడులు ప్రారంభించిన యువ నేస్తం అధ్యక్షులు మునిశేఖర్



ఏర్పేడు : యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం రాజులపాళ్యం గ్రామం ఎస్టీ కాలనీ లో ఉన్న పేద పిల్లలకు సాయంత్రం పూట బడులు ప్రారంభించడం జరిగిందని యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్ మాట్లాడుతూ గిరిజనులు అన్నీ రంగాలలో వెనుకబడుతున్నారని వారు అభివృద్ధి చెందాలంటే గిరిజన పిల్లలందురు చదువు కోవాలని తెలిపారు. అందులో భాగంగానే మా వంతు సహాయంగా సాయంత్రం పూట బడులు ప్రారంభించామని తెలిపారు. గిరిజన పిల్లలకు అన్నీ రకాలుగా సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలోయువనేస్తం అసోసియేషన్ కన్వీనర్ హనుమంత్ నాయక్. అరుణ తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి నార్కేట్ పల్లి హైవే పై రొంపిచర్ల సమీపములో ఘోర రోడ్డు ప్రమాదం




రొంపిచర్ల ప్రజాపలన ప్రతినిధి(డిసెంబర్4):పల్నాడు జిల్లా,రొంపిచర్ల మండలం:హైదరాబాద్ నుండి కనిగిరి వైపు వెళ్తున్న లారీ నీ ఢీ కొట్టిన కారు.ప్రమాదంలో ఇద్దరు మృతి,ముగ్గురికి గాయాలు మృతులు కనిగిరి పట్టణానికి చెందిన మల్లికార్జునరావు, ప్రసాద్ గా గుర్తింపు. మిగిలిన వారిని అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుకొని వెళ్లారు.

## బొద్దుకురి యోసేబు జ్ఞాపకార్థం 38వ రోజు అన్న క్యాంటీన్



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్. 4.స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 38వ రోజు కర్లపాలెం కు చెందిన కీ.శే.బొద్దుకురి యోసేబు,జ్ఞాపకర్థం వారి మనుమరాలు రత్న కిరీటి,మనువళ్ళు రత్న రోహిత్,సత్య కిరీటి గార్ల సహకారంతో దాదాపు 250 మంది పేదలకు దాతలతో కలిసి అన్నవితరణ చేసిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ.పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మధన్యవాదాలు తెలిపారు.

## మూడు కోట్ల 50 లక్షల రూపాయలతో రొంపిచర్లలో అభివృద్ధి శ్రీకారం: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 4 (ప్రజాపాలన ప్రతినిధి) : రొంపిచర్ల మండలంలో 3.50 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గోపిరెడ్డి .అభిమాన నేతలను ఘనంగా ఆహ్వానించి వారిపై పూల వర్షం కురిపించిన గ్రామవాసులు మరియు మహిళలు.రొంపిచర్ల మండలం రొంపిచర్ల గ్రామం లో టిటిడి కళ్యాణమండపం,వేణుగోపాల స్వామి దేవస్థానం పునర్నిర్మాణము,మరియు బుచ్చిబపన్నపాలెం గ్రామం లో కళ్యాణ మండపమునకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ,ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు , వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీపీ,జడ్పిటిసి,మరియు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సాహ పూరితంగా సిఐటియు మహా సభ




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 4 :తగరపువలస: స్థానిక సిఐ టి యు కార్యాలయం వద్ద శని వారం ఉత్సాహ పూరితంగాసిఐ టి యు భీమిలి జోన్ ప్రధమ మహా సభ జరిగింది.గత మూడేళ్ల కాలంలో జరిగిన వివిధ పోరాటాల పై సమీక్ష జరిపారు.ఈ మహా సభ కు ముఖ్య అతిథిగా హాజరైన సిఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్ మాట్లాడుతూ,కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరి స్తున్న విధానాలు కార్మిక వర్గానికి తీవ్ర నష్టం చేకూరుస్తున్నా యని దజమెత్తా రు. ప్రజల సొమ్ముతోనిర్మించిన ప్రభుత్వ రంగాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెడుతోందని విమర్శించారు. అంతేగాకుండాసహజ వనరులను, ప్రభుత్వ ఆస్తులను కూడా ధారా దత్తం చేస్తోందని మండి పడ్డారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్, ఇన్సూరెన్స్,బ్యాంకులు వంటి రంగాలను ప్రైవేటీకరణ చేస్తున్న ట్లు వివరించారు.ప్రైవేటీకరణ విధానాల వల్లఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తరగతులకు రిజర్వేషన్లు దక్కవని స్పష్టం చేశారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేసేందుకుకేంద్రం కుట్రలు చేస్తుందనినిప్పులు చెరిగారు.ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు చేయని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన వైసీపీ ప్రభుత్వం ,మౌనం వహిస్తుందని అన్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయులు, కార్మికుల ఉద్యమాలపై వైసీపీప్రభుత్వం తీవ్ర నిర్బంధం ప్రయోగి స్తుందని విమర్శించారు .సి ఐ టి యు జోన్ కార్యదర్శిఆర్ ఎస్ ఎన్ మూర్తి అధ్యక్షతన జరిగిన సభలోయూనియన్ నాయకులు రవ్వ నరసింగరావు, ఎస్ అప్పల నాయుడు, నీలా తి రాము,కె వెంకట లక్ష్మి తదితరులు మాట్లాడారు.

## ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి .. దుగ్గెంపూడి.జానకీ రామయ్య




పల్నాడు జిల్లా, దుర్గి ప్రజాపాలన ప్రతినిధి: తెలుగు దేశం పార్టీ ఆ ధ్వర్యంలో ఇదేం ఖర్మ ఈరాష్ట్రానికి అనేకా ర్యక్రమాన్ని శనివారం సాయంత్రం కోలగుట్ల గ్రామంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దుగ్గెంపూడి జానకి రామయ్య. లింగా పుల్లయ్య, లింగా రమేష్ బృంగ శ్రీ ను మేకలదాసు సింగు నాగేశ్వరరావుల బృం దం ఇంటింటికి తిరిగి వైసిపి పాలనలో జరు గుతున్న అరాజక పాలన గురించి ప్రజల కు వి వరించారు నిత్యవసర సరకులు విపరీతంగా పెరిగిన కరెంట్ బిల్లు లు ,గ్యాస్ ధరలు రై తులకు సక్రమంగా క రెంట్ సప్లై చేయకపోవ దం భవనకార్మికులకు జీవ నభృతి కల్పించక పోవడం లాఅండ్ ఆర్డ ర్ ను సరిగ్గా అమలు చేయకుండాతెలుగు పార్టీ నాయకులు, కార్యకర్తలు పైపోలీసు లు కేసు లు పెట్టి బెది రించడం . ఇసుక కొ రత ,ని రుద్యోగ భృతి సరైన రోడ్లు ,రహదారు ల వి స్తరణ చేయకపో వడం డ్రైనేజీ కాలువ లు ,లోఓల్టేజితో ప్రజ లు ఇబ్బందులు పాడు తున్నారని ప్రజల నుం చి ప్రశ్నలరూపంలో అ డిగి తెలుసుకున్నారు మనరాష్ట్రాన్ని పట్టి పీ డిస్తున్న ఇలాంటిదు స్తితికి చరమగీతం పా డేందుకే టీడీపీ అధి నే త మాజీ ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు ఇదేం ఖర్మ మ నరాష్ట్రాన్నికి కార్య క్ర మం చేపట్టారని మా చర్ల నియోజకవర్గ టీ డీపీ ఇన్చార్జి జూలకం టి బ్రహ్మరెడ్డి సారధ్యం లో ఈకార్యక్రమం జరు గుతుందన్నారు అమ రావతి రాజధాని గా రాష్ట్రం అభివృద్ధి చెం దాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని వారు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో దుగ్గెం పూడి మన్నెయ్య ,త క్కెళ్ళపాటి వెంకటేశ్వ ర్లు. హనుమంతరావు దొండపాటి చెన్న య్య కెసీఆర్, కృష్ణ ,కం దుల విజయ్ .సూరె కృష్ణ ఎ.ఎలిషాబాబు ,ఎన్ కొండలు .జానిభాషా పార్టీ కార్యకర్తలు అభి మానులు పాల్గొన్నారు.

## జనసేనతోనే బీసీలకు న్యాయం: బొమ్మిడి నాయకర్



నరసాపురం, నవంబర్ 4 (ప్రజాపాలన ప్రతినిధి) :పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని భావించి పలు బీసీ కులాల వారు జనసేన పట్ల ఆకర్షితులవుతున్నారని జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ అన్నారు. వైసీపీ సీనియర్ నాయకుడు, నరసాపురం మండలం ఎల్బీచర్ల గ్రామ మాజీ వైస్ ప్రెసిడెంట్ గుబ్బల మార్రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది ఆదివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వీరికి నాయకర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ బీసీల పట్ల నిజమైన నిబద్ధత కలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్ మాత్రమేనని గత ఎన్నికలలో బీసీ కులానికి చెందిన పితాని బాలకృష్ణకు మొట్టమొదటి పార్టీ టికెట్ ఇవ్వడమే దీనికి నిదర్శనమని ఆయన అన్నారు. గత 2021లో మత్స్యకారులకు వ్యతిరేకంగా ఉన్న 217 జీవోను వ్యతిరేకిస్తూ పవన్ కళ్యాణ్ మత్స్యకార దినోత్సవం రోజున నరసాపురంలో మత్స్యకారులకు మద్దతు ప్రకటిస్తే ఈ సంవత్సరం అదే రోజున నరసాపురంలో సభ నిర్వహించిన ముఖ్యమంత్రి జగన్ మత్స్యకారులను ఏం ఉద్ధరించారని నాయకర్ ప్రశ్నించారు. రానున్న రోజులలో కులమతాలకు అతీతంగా సమిష్టి కృషితో పనిచేసి నియోజకవర్గంలోనూ, రాష్ట్రంలోనూ జనసేన పార్టీ విజయానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. గుబ్బల మార్రాజు మాట్లాడుతూ పార్టీలో అన్ని వర్గాల వారితో కలిసి సమిష్టిగా పనిచేసి నియోజకవర్గంలో పార్టీని విజయపథంలో నడిపిస్తామని అన్నారు. పార్టీలో చేరిన వారిలో గుబ్బల మార్రాజు, గుత్తుల శ్రీనివాసరావు, దొంగ వెంకటపతి, గుబ్బల సత్యనారాయణ, కడలి శ్రీనివాసరావు, గుత్తుల నాగమల్లేశ్వరరావు, గుత్తుల వెంకటేశ్వరరావు, గుత్తుల శ్రీకృష్ణ, పితాని శ్రీను, జక్కంశెట్టి మోహన్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ఆకన చంద్రశేఖర రావు, బందెల రవీంద్ర, ఆకుల వెంకటస్వామి, తోట శ్రీధర్, వలవల నాని, మాట్ల సూర్య, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్. 4. కర్లపాలెం మండలం పెదపులుగువారిపలెం గ్రామంలో బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎంపీటీసీ సభ్యులు సుబ్బారెడ్డి మరియు పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న నల్లమోతు వారి పాలెం ఎంపీటీసీ సభ్యులు మరియు బాపట్ల నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు.

## మెడ్ స్టార్ మెడికల్ క్యాంపును సందర్శించిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ డిసెంబర్ 4 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల నందు ఆదివా రం నాడు ఉదయం మెడ్ స్టార్ హాస్పిటల్స్ వారి ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన మెడికల్క్యాం పు ను మాజీశాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య స్థానిక తెదేపా నేతలతో కలసి సందర్శించి క్యాంపును ని ర్వహిస్తున్న యాజమాన్యము వారికి ప్రత్యేకమైన శుభా కాంక్షలు తెలియజేశారు.

## ప్రెసిడెంట్ చొరవతో ఎస్.సిపాత పేట రోడ్డు కు మోక్షం



కొవ్వూరు ప్రజాపాలన ప్రతినిధితూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలంలోని కుమారదేవం అభివృద్ధి పాదంలో భాగంగా మండలపరిషత్ నిధులతో సుమారు ముప్పై సంవత్సరాలుగా కనీసం కంకర రోడ్డు కూడా నోచుకోని దుస్థితి లో దాన్ని ప్రెసిడెంట్ చొరవతో సిమెంటు రోడ్లు నిర్మిస్తున్నారు,ఆ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు రోడ్డు నిర్మాణ పనులను పంచాయతీ రాజ్ ఏ.ఈ కృష్ణమూర్తి,పంచాయతీ ప్రెసిడెంట్ కాసాని దుర్గ,తొమ్మిదవ వార్డు మెంబెర్ ఎల్లావుల పోసియ్య,గ్రామ సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్ సురేష్ ,నాయకులు దగ్గరుండి నాణ్యతను పరిశీలించారు.



# ప్రజాపాలన

సంపాదకీయం

**సోమవారం 05, డిసెంబరు 2022**


## ప్రపంచ బ్యాంకు నివేదిక - పట్టణ ప్రజలపై పిడుగు

భారత దేశ పట్టణ, నగరాలపై ప్రపంచ బ్యాంకు అధ్యయనం చేసి ఒక నివేదికను విడుదల చేసింది. భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణీకరణ, పట్టణ జనాభా అవసరాలను తీర్చటానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించటానికి రాబోయే 15 ఏళ్లలో కనీసం 840 బిలియన్ డాలర్లు కావాలని ప్రపంచ బ్యాంకు తన నివేదికలో పేర్కొన్నది. మౌలిక సదుపాయాల కల్పనలో ప్రతి ఏడాది సగటున 55 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలని, ఇది దేశ స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో 1.18 శాతానికి సమానమని చెప్పింది. పెరుగుతున్న జనాభాకు ప్రజలకు అందుతున్న సేవలకు మధ్య పెద్ద అగాధం ఉందని ఈ లోటును పూడ్చటానికి ప్రభుత్వం, స్థానిక సంస్థల దగ్గర తగిన నిధులు లేవని...అందువల్ల ప్రైవేట్ వ్యాపార, వాణిజ్య సంస్థల నుండి అప్పుల ద్వారా సమకూర్చుకోవాలని ఆదేశించింది. అలాగే మౌలిక సదుపాయాల కల్పనను ప్రైవేట్ రంగానికి అప్పజెప్పాలని అలాగే ప్రజలకు అందిస్తున్న పౌర సేవల నిర్వహణకు సరిపడా యూజర్ చార్జీలు వసూలు చేయాలనే ప్రమాదకర సిఫార్సులు చేసింది. "భారతదేశ పట్టణ మౌలిక సదుపాయాలకు అవసరమైన నిధులు మరియు వాణిజ్య పెట్టుబడులకు పరిమితులు తీసుకోవాల్సిన విధానపరమైన విధానాలు" అనే పేరుతో ప్రపంచ బ్యాంకు నవంబర్ 14న నివేదిక విడుదల చేసింది. నివేదికలోని ముఖ్య అంశాలను పరిశీలిస్తే ప్రస్తుత దేశ పట్టణ జనాభా 47 కోట్లు ఉందని అది 2036 నాటికి 60 కోట్లకు చేరుతుందని ఇది దేశ జనాభాలో 40 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపింది. పెరుగుతున్న ఈ జనాభాకు అవసరమైన మున్సిపల్ సేవలైన మంచినీటి సరఫరా, మురుగునీటి కాలువలు, పారిశుధ్యం, రోడ్లు, స్మార్ట్ లైటింగ్, సామాజిక, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు 450 బిలియన్ డాలర్లు అవసరమవుతాయి. మరో 300 బిలియన్ డాలర్లు మెట్రో, ప్రధాన రవాణా రహదారులు (మాస్ ట్రాన్సిట్) కు ఖర్చు చేయవలసి ఉంటుంది. మొత్తం పట్టణ మౌలిక సదుపాయాల కల్పనలో కాపిటల్ వ్యయానికి సగటున జిడిపి లో 0.6 శాతం నిధులు కావాల్సి ఉంటుందని ప్రపంచ బ్యాంకు తెలిపింది. దేశంలోని ప్రస్తుత పట్టణ స్థానిక సంస్థలు ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేయగలిగిన పరిస్థితిలో లేవు. నేడు పట్టణ స్థానిక సంస్థలు మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తున్న నిధుల్లో 75 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వస్తున్నాయని, కేవలం 15 శాతం మాత్రమే స్థానిక సంస్థలు తమ సొంత ఆదాయాల నుండి సమకూర్చుకుంటున్నాయని నివేదిక చెప్పింది. ఆస్తి పన్ను ద్వారా వచ్చే ఆదాయం కూడా చాలా నామమాత్రంగా ఉందని, అది కూడా ఎదుగుబొదుగు లేకుండా ఉందని, 2011-18 మధ్యకాలంలో చూస్తే కేవలం దేశ జిడిపి లో 0.15 శాతం మాత్రమే ఉందని వాపోయింది. అదే మధ్య తరహా ఆదాయ దేశాల్లో చూస్తే ఆ దేశాల జిడిపి లో 0.3 నుండి 0.6 శాతం మధ్య ఆస్తిపన్ను ద్వారా వచ్చే ఆదాయం ఉందని పేర్కొంది. తక్కువ ఆదాయాల వల్ల స్థానిక పట్టణ సంస్థలు దేశంలో అమలవుతున్న పట్టణ పథకాలను కూడా పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతున్నాయి. ఉదాహరణకు గడిచిన ఆరేళ్లలో స్మార్ట్ సిటీ పథకం కింద 27 బిలియన్ డాలర్లు, అమృత పథకం కింద 10 బిలియన్ డాలర్లు విలువ గల ప్రాజెక్టులు ఆమోదించబడగా... వాటిలో వరుసగా కేవలం 22 శాతం, 18 శాతం మాత్రమే పూర్తి చేయగలిగాయని నివేదిక తెలిపింది. అలాగే పట్టణ స్థానిక సంస్థలు స్వల్ప ఆదాయానికే పరిమితమవ్వటం వల్ల రుణ సామర్థ్యాన్ని కోల్పోతున్నాయని చెప్పింది.దేశంలో పౌరసేవలకు అమలు చేస్తున్న యూజర్ చార్జీలు చాలా దారుణంగా ఉన్నాయని, సేవలకు నామమాత్రంగా రుసుములు వసూలు చేయాలనే విధానం పట్టణ స్థానిక సంస్థల ఆదాయానికి గండి కొడుతున్నదని, ఈ విధానం ప్రైవేట్ పెట్టుబడులను నిరుత్సాహ పరుస్తున్నదని, కనుక ఈ సంస్థల ఆర్థిక స్థిరత్వానికి తప్పనిసరిగా మౌలిక సదుపాయాలపై పెట్టిన ఖర్చును తిరిగి యూజర్ చార్జీల రూపంలో పూర్తిగా రాబట్టాలని ఆదేశించింది.భారతదేశంలో గత రెండు దశాబ్దాల్లో పట్టణ రంగంలో అమలు చేసిన ప్రభుత్వ-ప్రైవేట్-భాగస్వామ్య (పిపిపి) పథకాలను కూడా సమీక్షించింది. 2000 సంవత్సరం నుండి నేటి వరకు కేవలం 5 బిలియన్ డాలర్లు విలువగలిగిన పిపిపి ప్రాజెక్టులు మాత్రమే అమలు జరగాయని, ఇవి చాలా నామమాత్రమని పేర్కొన్నది. అలాగే 2007-12 మధ్య కాలంలో పిపిపి ప్రాజెక్టులు గణనీయంగా పెరిగినప్పటికీ ఆ తరువాత బాగా తగ్గిపోయాయని ఆందోళన వెలిబుచ్చింది. 2000 సంవత్సరం నుండి ఆమోదించబడ్డ మొత్తం పిపిపి పెట్టుబడుల్లో కేవలం మూడింట ఒక వంతు మాత్రమే ఆచరణ నోచుకుందని గత దశాబ్దంలో చూస్తే కేవలం 55 ప్రాజెక్టుల్లో 17 బిలియన్ డాలర్లు పెట్టుబడి మాత్రమే పెట్టబడిందని తెలిపింది. స్థూలంగా ప్రపంచ బ్యాంకు నివేదిక సిఫార్సు చేసిందేమంటే దేశ పట్టణ జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో పట్టణ, స్థానిక సంస్థలు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించలేకపోతున్నాయి కాబట్టి ఆ బాధ్యత నుండి వైదొలిగి ప్రైవేట్ సంస్థలపరం చేయాలని ఆదేశిస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద నిధులు, గ్రాంట్లు కొరకు ఆధారపడకుండా ప్రైవేట్ వ్యాపార, వాణిజ్య సంస్థల నుండి సమకూర్చుకోవాలని సూచించింది.ఆస్తి పన్ను పెంచి ఆదాయాన్ని పెంచుకోవాలి. పౌరసేవలకు, మౌలిక సదుపాల కల్పనపై చేస్తున్న వ్యయాన్ని పూర్తిగా (కాస్ట్ రికవరీ) ప్రజల నుండి యూజర్ చార్జీల రూపంలో వసూలు చేయాలి. వీటి అమలుకు ఆటంకంగా ఉన్న విధానాలన్నింటిని మార్చేసి ప్రైవేట్ పెట్టుబడులకు స్వేచ్ఛ కల్పించాలని తెలిపింది. భారత పట్టణ రంగంలో పాలకులు అమలు చేయాల్సిన విధానాల గురించి ప్రపంచ బ్యాంకు నివేదిక వెలువరించడం ఇదే మొదటిసారి కాదు. 1991లో ప్రారంభించబడ్డ సరళీకరణ విధానాల్లో భాగంగా అనేక నివేదికలను పట్టణ సంస్కరణల అమలుకు విడుదల చేసింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి పట్టణాభివృద్ధిలో దేశం అనుసరిస్తూ వస్తున్న విధానాలను మార్చి సైద్ధాంతికంగా ప్రైవేటీకరణ విధానాల వైపు పట్టణ వ్యవస్థను మార్చేందుకు ప్రపంచ బ్యాంకు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నాయి. 1994 లోనే ఇండో-యూఎస్ (ఫైర్-డి) అనే పథకాన్ని ప్రారంభించాయి. ప్రణాళికాసంఘం మీద ఒత్తిడి తీసుకొచ్చి మొదటి సారిగా 8వ పంచవర్ష ప్రణాళికలో పౌరసేవలకు కాస్ట్ రికవరీ విధానాన్ని ప్రవేశపెట్టించింది. ఆ తరువాత ప్రతి ప్రణాళిక లోను వివిధ రూపాల్లో పట్టణ సంస్కరణల అమలుకు చేపట్టాల్సిన చర్యలను ప్రవేశపెట్టబడ్డాయి. 2004, 2009లో కూడా ప్రపంచ బ్యాంకు పట్టణ రంగంలో భారత్ అనుసరించాల్సిన సంస్కరణలపై ప్రత్యేక నివేదికలు ఇచ్చింది. విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, పెట్టుబడులు, విద్యుత్, రహదారులు, నీటి ప్రాజెక్టులు తదితర రంగాల్లో దేశంలోను, వివిధ రాష్ట్రాల్లోను, ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రం లోను అమలు చేయాల్సిన విధానాల గురించి అనేక నివేదికలు ప్రపంచ బ్యాంకు గతంలో ఇచ్చింది. ఇప్పుడు దేశ వ్యాప్తంగా పట్టణ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చేయటానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నది. ఈ సంస్కరణల అమలుకు గ్రాంట్లు, రుణాలు ప్రపంచ బ్యాంకు ఇస్తుంది. ఇప్పుడు దేశంలో చాలా నగరాలు, పట్టణాల్లో ప్రపంచ బ్యాంకు నిధులతో అనేక కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. ఇవన్నీ సంస్కరణలతో ముడిపెట్టినవే. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ పట్టణ ఆధునీకరణ మిషన్ (జెఎన్ఎన్‌యుఆర్ఎం)కు ప్రపంచ బ్యాంకు నిధులు మంజూరు చేసింది. నిధులిచ్చి ఈ పథకం ద్వారా దేశంలోని 63 నగరాల్లో అనేక సంస్కరణలు అమలు చేయించింది.

# ప్రజాగొంతు మూగవోలేదు-మ్యూట్ లో ఉంది...

ఏ మహానుభావుడు నిర్వచించాడో తెలియదు గానీ, ఈ మధ్య సామాజిక మాధ్యమాల్లో పత్రికల స్వభావాన్ని, పాత్రికేయ విలువల్ని అత్యంత స్పష్టంగా విపులీకరించే రెండే రెండు లైన్ల సూక్తినొకదాన్ని రూపొందించాడు. అది - 'నాటి పత్రికలు ముద్రించబడి అమ్ముడుపోయేవి, నేటి పత్రికలు అమ్ముడుపోయి, ముద్రించబడుతున్నాయి' అనంటూ. ఈ చిన్న వాక్యం పత్రికల రూపాన్ని మాత్రమే కాక, పాత్రికేయుల, ప్రచురణ కర్తల స్వరూప స్వభావాలను విడమర్చి చెబుతుంది. ఈ విపరిణామం ఒక్క ముద్రణా రంగంలో ఉన్న పత్రికలకు మాత్రమే కాక, ప్రసారమధ్యమాలైన టీవీలకుబీ మరియు నేడు ఇబ్బడిముబ్బడిగా పుట్టుకొస్తున్న యూట్యూబ్ ఛానళ్ళు లాంటి సామాజిక మాధ్యమాలకూ వర్తిస్తుంది. ఈ విపరిణామం అప్పటికప్పుడు సంభవించినది కూడా కాదు, కాలానుగుణంగా జరిగిన మార్పులు కూడా ఈ మార్పుకు కారణమే. ఎందుకు ఇంత తీవ్రమైన మార్పు సంభవించింది? ఈ వైపరీత్యానికి దారి తీసిన కారణాలు, కారకాలను తర్కిస్తే ఈ ప్రశ్నకు జవాబు దొరుకుతుంది. పత్రికల పుట్టుక, పోకడ విషయంలో విశ్వవ్యాప్తంగా జరిగిన పరిణామాలతో నాకు పరిచయం లేదు గానీబీ రాచరిక సమాజం నుండి ప్రజాస్వామ్య సమాజంగా - ఇండియా సమాజం రూపాంతరం చెందుతూ వచ్చిన కాలం నుండి గమనిస్తే - పత్రికల పుట్టుక ఓ ఉన్నతమైన ఆశయం కోసం జరిగేది. ఏ ఆశయం కొసమైతే అట్టి పత్రికలు నడుం కట్టేవో, ఆ ఆశయ సాధన పూర్తయ్యే వరకు అవి అవిశ్రాంతంగా పనిజేసేవి. అనేక మంది మహానుభావులు చేపట్టిన అట్టి నమూనాలు చాలా మందికి తెలిసినవే కాబట్టి నేనిక్కడ మళ్ళీ ప్రస్తావించను. అప్పట్లో సామాజిక, రాజకీయ సంస్కర్తలు సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అకృత్యాలను అసమానతలను ఎలుగెత్తి చూపటం ద్వారా ప్రజా చైతన్యాన్ని రగిలిస్తూ అట్టి సామాజిక దౌష్ట్యాన్ని నిలువరింప జూసేవారు. అలా వచ్చిన ప్రజా చైతన్యాన్ని ఓ ప్రజా ఉద్యమంగా మరల్చేందుకు తదనంతర కాలంలో కూడా ఆ ప్రజా ఉద్యమం దీర్ఘ కాలం నిలబట్టేందుకు పత్రికలను ఓ మాధ్యమంగా ఉపయోగించేవారు. సూక్ష్మంగా చెప్పాలంటే 'పత్రికలు ప్రజాపక్షపాతులు'గా మెలిగేవి. అందుకే అవి - శాసన నిర్మాణ, కార్యనిర్వహణ, న్యాయ శాఖల సరసన జేరిబీ 'రాజ్య నిర్మాణానికి నాలుగో స్తంభం' గా గుర్తింపు తెచ్చుకోగలిగాయి. కొంతకాలం ఈ పత్రికలు కాస్తో కూస్తో నిష్పాక్షిక సేవలు అందించినప్పటికీ, రాన్రాను కాలాను'గుణం'గా వచ్చిన మార్పుల వల్ల తమ ప్రతిష్టను మసకబార్చుకొన్నాయి. అందుకే 1980 దశకం లోనే - అనగా భారతానికి స్వాతంత్రం వచ్చిందని చెప్పబడుతున్న దాదాపు 35 ఏళ్లకే ఈ పత్రికల దుష్ట స్వభావాన్ని తెలుపుతూ శ్రీశ్రీ "పెట్టుబడి దారుల విష పుత్రికలీ పత్రికలు" అని తీవ్రంగా ఈసడించాడు. మనకు సాధారణంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, వినోద విషయాలపై వార్తలను విశ్లేషణలను అందించే పత్రికలు విడి విడిగా ఉండేవి, ఇప్పటికీ కొన్ని ఉన్నాయి. అవి దిన, వార, పక్ష, మాస ఇత్యాది కాలిక పత్రికలుగా వెలువడుతూ ఉంటాయి. అయితే కాలాను'గుణం'గా వచ్చిన మార్పులతో మిగతా కాలిక పత్రికలు కాస్త వెనకబడిపోగాబీ దినపత్రికలకు మాత్రం అంతో ఇంతో ప్రజాదరణ లభించింది. దానికి కూడా కారణం - పాఠకులకు అప్పటికి దిన పత్రికలను చదవటం ఓ వ్యసనంగా మారడమే! గ్లోబలైజేషన్లో బాగంగా సామజికార్ధిక రాజకీయ రంగాల్లో సంభవించిన మార్పుల వల్ల ముద్రణా రంగంలో వచ్చిన మార్పుల వల్ల ఫ్రోటో టైప్ యంత్రాల ప్రవేశంతో పత్రికా నిర్వహణ మరింత భారమై అనేక దిన, వార, పక్ష పత్రికల ప్రచురణ, నిర్వహణ దాదాపు ఆగిపోయింది. ఎవరైతే భారీగా పెట్టుబడి పెట్టగలరో అట్టి వారి పత్రికలే నిలబడ్డాయి. వారి నియంతృత్వమే కొనసాగుతూ వచ్చింది, వస్తోంది. ఈ పరిణామం తర్వాత, ఈ నియంతృత్వ పెట్టుబడిదారుల పత్రికలు పాత్రికేయ రంగంలో పక్కా వ్యాపార, లాభార్జన ధోరణి జొప్పించాయి. భారత స్వతంత్ర సంగ్రామం నాడే ఈ వ్యాపార ధోరణి మొదలైందని బాబాసాహెబ్ అంబేద్కర్ మాటల్లో మనకర్థం అవుతుంది. బహిష్కృత భారత్, ప్రభుద్ధ భారత్, మూక్ నాయక్ వంటి ప్రజా ప్రయోజన పత్రికలు నడిపిన ఆయన ఒక చోట - "భారతదేశంలో జర్నలిజం ఒకనాడు వృత్తి, నేడది వ్యాపారం అంటారు. దాని ఫలితంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, వ్యాపార, వినోద ఆధ్యాత్మిక శీర్షికలన్నింటినీ ఒకే దిన పత్రికలో చొప్పిస్తూబీ అయా ప్రత్యేక రంగాల్లో పనిచేసే నిమిత్తం నెలకొల్పబడ్డ పత్రికలన్నీ మూతబడేట్టు చేశాయి. 1990వ దశకం తర్వాత వేగవంతమైన సామాజిక రాజకీయ పరిస్థితులను తమకనుకూలంగా మార్చుకొనుటకున్ను, తమ రాజకీయాధికారంను స్థిరపర్చుకొనుటకున్ను ఈ నియంతృత్వ దిన పత్రికలు ఓ క్రమపద్ధతితో ప్రజా ఉద్యమాలను కట్టడి చేయుటకు ప్రయత్నించి గొప్ప విజయం సాధించాయి. అప్పటి వరకు పత్రికల ద్వారా అతి విస్తృత ప్రదేశాలకు చేరుతున్న ప్రజా ఉద్యమ వార్తలను జిల్లా ఎడిషన్లు, నియోజకవర్గ ఎడిషన్లు ప్రారంభించుట ద్వారా కట్టడి చేసేశారు. పొరుగు జిల్లా, పొరుగు నియోజకవర్గ వార్తలు పక్క ఊరోడికి కూడా తెలియకుండా జేసి, తద్వారా ప్రజా ఉద్యమ విస్తృతిని అరికట్టగలిగారు. దీనితో పాటు - రాజకీయాల్లో వ్యాపార దృక్పథం ఎప్పుడైతే బలపడిందో అప్పుడేబీ రాజకీయాధికారం మరొక సామాజిక వర్గానికి దక్కకూడదన్న దుష్ట తలంపు పత్రికలను కరపత్రికల స్థాయికి దిగజార్చి, అసలు వార్తలను మరుగుపరచి, నకిలీ వార్తలను ప్రచురించటం, 'వంట వార్తలను' వడ్డించటం మొదలెట్టారు. అప్పటి నుండే పత్రికలు 'ముందుగానే అమ్ముడయిపోయి తర్వాత ప్రచురించబడుతున్నాయి'. ఈ విధానం కేవలం పత్రికలకు మాత్రమే కాదు, ప్రసార మాధ్యమాలకు, నేడు ఇబ్బడి ముబ్బడిగా ప్రజా పాత్రికేయం పేరున పుట్టుకొస్తున్న యూట్యూబ్ చానళ్లకు కూడా వర్తిస్తుంది. ఈ పరిణామాలతో ఒక వైపు సామాజిక ప్రజా ఉద్యమాలు చల్లబడిపోగాబీ రాజకీయ ఉద్యమాలు పక్క దారి పట్టించబడ్డాయి. ఈలోగా గ్లోబలైజేషన్ ప్రభావం వల్ల కెరీరిజం బలపడిబీ ప్రజల్లో 'తిరుగుబాటు స్వభావానికి బదులు జరుగుబాటు స్వభావం బలంగా పెరగటం' వల్ల ఉద్యమించే స్వభావం కొండెక్కింది. ఇప్పుడు ఒక ప్రధాన ప్రశ్న ప్రజా ఉద్యమసంస్థలు, అభిలాషుల ముందుకొస్తుంది. ప్రజల్లో ఉద్యమ స్వభావమే నశించిపోయినపుడు పత్రికలతో పనేముంది? ఒక సామాజిక ఉద్యమమయినా, రాజకీయ ఉద్యమమయినా, లేక ఆధ్యాత్మిక ఉద్యమమయినా ప్రచారం ద్వారానే విస్తృతి చెందుతాయి. ఆ ప్రచారానికి పత్రికలు మాధ్యమంగా పంజేస్తాయి. అందుకే బాబాసాహెబ్ అంబేడ్కర్ మరొక సందర్భంలో "ప్రజా ఉద్యమం లేని పత్రిక రెక్కలు లేని పక్షి లాంటిది" అని చెబుతూనేబీ "ప్రజా ఉద్యమం లేని పత్రిక, పత్రిక లేని ప్రజా ఉద్యమం మనజాలవు" ఉద్బోధిస్తారు. దీనిని బట్టి ఇప్పుడు ప్రజా ఉద్యమ కారుల ముందు రెండు పనులున్నాయనేది అర్థమవుతుంది. ఆ రెండు పనులూ సున్నా స్థాయి నుండి మొదలెట్టవలసినవే. ఒకటి - సమకాలీన పరిస్థితులకు తగ్గట్టు ప్రజా ఉద్యమాలు నిర్మించటం. అనగా గ్లోబలైజేషన్ ప్రభావం వల్ల ప్రజల వృత్తి వ్యాపకాల్లో, రాబడి, ఖర్చుల విధానాల్లో అనూహ్య మార్పులు సంభవించాయి. గతంలో ఉన్నట్టు అవ్యవస్థీకృత రంగంలో వ్యవసాయ కూలీలు, రైతులుబీ వ్యవస్థీకృత రంగంలో పెట్టుబడిదారులు, కార్మికులు - ఇలా రెండు మూడు ట్రేడ్లు మాత్రమే కాకబీ వృత్తుల్లో - సెక్యూరిటీ గార్డులు, భవననిర్మాణ కార్మికులు (దానిలో మళ్ళీ ఆరేడు రకాల ఉప వృత్తులు), డ్రైవర్లు, క్లీనర్లు, సాఫ్ట్వేర్ కు అనుబంధంగా ఉన్న సాంకేతిక పనివారు, స్వయం ఉపాధి పొందే వారు - ఇలా అనేక రకాలైన మార్పులు వృత్తుల్లో ఏర్పడ్డాయి. అలాగే రాబడి పెరిగినప్పటికీ ప్రజల్లో అనుత్పాదక ఖర్చు పెరిగిపోయింది. ఇదివరకటిలా అమ్మకందార్ల దోపిడీ ప్రత్యక్షం గా కనబడదు. అది బాధాకరంగా కూడా అనిపించదు. మద్యంపై ఖర్చు, శుభ, అశుభ కార్యక్రమాలకు అనవసర బడాయి ఖర్చు, మోటార్ సైకిళ్ల కొనుగోళ్లు, సెల్ ఫోన్ల పై ఖర్చు తదితరాల వల్ల కొనుగోలుదారే స్వయంగా ఐచ్ఛిక దోపిడీకి గురి కాగల అనవసర వినియోగ విధానం ప్రజల్లో అలవడింది. ఈ వినియోగవాద విధానానికి వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యం చేయాలి. మరో వైపు రాజకీయపార్టీలు అన్నీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలుగా మారిబీ ప్రజా శ్రేయస్సు కోసం కాకబీ లాభార్జనకు స్వార్థపరులు రాజకీయ రంగాన్ని ఆశ్రయించటం జరుగుతుంది. ఇందువల్ల సామాన్య ప్రజలు మరింత సున్నిత దోపిడీకి గురవుతున్నారు. ఇదే రాజకీయ రంగం పరోక్షంగా ప్రేరేపిస్తున్న కుల చైతన్యం అల్ప సంఖ్యాక వర్గాల్లో ఆందోళనలకు ప్రేరేపిస్తున్నాయి. వీటన్నింటి పైనను ప్రజా ఉద్యమాలు నిర్మించబడాలి. ప్రజా చైతన్య సంఘాలు, వ్యక్తులు చేయాల్సిన రెండవ పని - ఈ మారిన పరిస్థితులన్నింటిని విస్తృతంగా ప్రచారం చేయుటకు వలయు మాధ్యమాలను తయారు చేసుకోవటం. మారిన సమకాలీన పరిస్థితుల వల్లనేమి, సైద్ధాంతిక రాద్ధాంతాల వల్లనేమి చీలికలు పీలికలు అయిపోయిన ప్రజా సంఘాలు పునర్నిర్మించబడి, లేదా పునః ప్రారంభం కాబడిబీ ప్రచార, ప్రసార సాధనాల ద్వారా ప్రజా ఉద్యమాలు తిరిగి సున్నా స్థాయి నుండి నిర్మించబడాలి. ఇది ప్రస్తుతమున్న పరిస్థితుల్లో అత్యంత క్లిష్టమైన, కష్టమైన పనియే. కానీ తప్పదు. ప్రత్యామ్నాయ ప్రజా ఉద్యమాలూ నిర్మించబడాలి, వాటిని ప్రమోట్ చేసుకొనేందుకు ప్రత్యామ్నాయ పత్రికలు ప్రారంభించబడాలి.అందుకోసం అభ్యుదయ వాదులు, శ్రామిక, కర్షక శ్రేయోవాదులు చొరవ చూపాల్సిందే!


**మా. రాజేంద్రన్**
**సామాజిక కార్యకర్త.**
**91 94 9151 8909, o91 9966 306 555.**


# భోపాల్ దుర్ఘటన నుండి నేర్చుకున్న పాఠం ఏమిటి ?




అది 1984వ సంవత్సరం డిసెంబర్ 2వ తేదీ రాత్రి. మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భోపాల్ నగరం. అమెరికాకు చెందిన అతి పెద్ద బహుళజాతి కంపెనీ యూనియన్ కార్బైడ్ కంపెనీ (యు.సి.సి.) నుండి మిథేల్ ఐసోసైనేట్ (ఎం.ఐ.సి.-మిక్) అనే 41 టన్నుల విషపూరిత రసాయన వాయువు ఒక స్టోరేజ్ ట్యాంకు నుండి నిద్రిస్తున్న నగరమంతటా వ్యాపించింది. 2,500 మంది అప్పటికప్పుడే మరణించగా క్రమంగా మృతుల సంఖ్య 22 వేల మందికి చేరింది. దాదాపు అయిదు లక్షల యాభైవేల మంది ప్రజలు తీవ్రమైన ప్రభావానికి గురయ్యారు. వందలాది మంది శాశ్వతంగా వికలాంగులయ్యారు. గర్భిణీ స్త్రీలు మృత శిశువులను ప్రసవించారు. 15 వేల పశువులు, ఇంకా వేల సంఖ్యలో పక్షులు కూడా చనిపోయాయి. ఈ విషవాయువు వల్ల సంభవించే దీర్ఘకాలిక ప్రభావాల వల్ల నేటికీ ప్రజలు వైద్యం చేయించుకోవాల్సి వస్తున్నది. ఈ దారుణమైన దుర్ఘటనకు కారకులెవరు? నిందితులను శిక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందా? బాధ్యులకు శిక్షపడిందా? భోపాల్ ప్రజలకు తగిన విధంగా నష్టపరిహారం ఇచ్చారా? వారి వైద్య ఖర్చులు చెల్లించారా? ఇలాంటివి జరగకుండా అడ్డుకునేందుకు, జవాబుదారీతనం కల్పించేందుకు భారత ప్రభుత్వం గుణపాఠాలు తీసుకుందా? వీటన్నింటికీ ఒకే ఒక విషాదకరమైన సమాధానం ' లేదు ' అని మాత్రమే. అణుప్రమాదాల చరిత్రలోనే అతిపెద్దదైన ప్రమాదం జపాన్‌లోని ఫుకుషిమా ఘటన. దీని నుండి కూడా మన పాలకులు ఎటువంటి పాఠం నేర్చుకోలేదు. దీనికి మరో నిదర్శనం మన దేశంలో అణు ప్రమాదాలు సంభవించినప్పుడు అమెరికా కంపెనీలు బాధితులకు పరిహారం చెల్లింపు నుండి మినహాయింపు ఇవ్వటం. భోపాల్ ప్లాంట్‌లో భద్రతాచర్యలు లేవనే సమస్యను ఆ ప్లాంట్‌లోని కార్మిక సంఘాలు పదే పదే లేవనెత్తాయి. వాటిని యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోలేదు. కానీ చివరకు బాధపడిందెవరు? కార్మికులు, భోపాల్‌లోని పేదలు మాత్రమే. ప్లాంట్ చుట్టూ ఉన్న కార్మికుల కాలనీలు, పేదల బస్తీలు, మురికివాడల్లో నివసించేవారే ఎక్కువగా నష్టపోయారు. అందువల్ల న్యాయం కోసం జరిగిన ఈ పోరాటం కూడా దోపిడీ చేసేవారికి, బహుళజాతి కంపెనీల అత్యాశకు, ప్రభుత్వంలోని వారి మద్దతుదార్లకు వ్యతిరేకంగా దోపిడీకి గురౌతున్న పేదలు జరిపిన పోరాటమే. ఈ మొత్తం విషాదగాథ కొన్ని కఠోర సత్యాలను మన ముందుంచాయి. యుపిఎ, ఎన్‌డిఎ కేంద్ర ప్రభుత్వాలు అమెరికా, భారత బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడుతూ వచ్చాయనేది మొదటిది. న్యాయ వ్యవస్థలో కూడా ఈ వర్గ పక్షపాతం ప్రతిబింబించింది. ఇక రెండవ సత్యం మరణించిన 22 వేల మంది, గాయపడిన లక్షలాది మంది ప్రజలు పేదవారే.ప్రపంచంలో ఎక్కడా ఎవరూ ఉపయోగించ వీలులేని అధ్వాన్నమైన టెక్నాలజీని భోపాల్‌లో వాడినట్లు గ్యాస్ దుర్ఘటన సంభవించేవరకూ తెలియదు. ఇప్పటికీ భోపాల్ యు.సి.సి. ప్లాంట్‌లో వేలాది టన్నుల విషపూరిత పదార్థాలున్నాయి. ఆ విషపూరిత వ్యర్థాలు తీవ్ర పరిణామాలతో భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నాయి. వీటిని సక్రమంగా నిల్వ చేయకపోవడం వల్ల ప్రమాదం కొనసాగుతూనే ఉంది. కార్పొరేట్, ఎం.ఎన్.సి శక్తివంత కంపెనీలు తమ చేష్టల వల్ల ప్రస్తుత తరంపైనా, రేపటితరాలపైనా చూపే ప్రభావాల గురించి పట్టించుకోవు. తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు ఆర్జించే ఏకసూత్ర కార్యక్రమం వారిది. కాబట్టి మన దేశంలో పరిహారాలకు సంబంధించి కఠినమైన చట్టాలు తేవాలి. భోపాల్ దుర్ఘటనను ఎన్నడూ మరచిపోరాదు. దీనికి కారకులైనవారిని బోనులో నిలబెట్టాలి. యు.సి.సి ని చేపట్టిన నేటి డోవ్ కెమికల్ లేదా కేంద్ర, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు భోపాల్ ప్లాంట్‌లోని వ్యర్థ పదార్థాలను తొలగించే బాధ్యత చేపట్టాలి. నష్ట పరిహారం పెంచాలి. బాధితుల కోసం సక్రమమైన వైద్య వ్యవస్థను ఏర్పాటుచేసి వారికి అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలి. ఒక స్వతంత్ర్య, స్వయంపాలక అణు భద్రతా నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయాలి. భోపాల్ దుర్ఘటన నుండి గుణపాఠం నేర్చుకోకపోతే భవిష్యత్ తరాలు పాలక వర్గాలను క్షమించవు.

## 1976-1979 పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం



నందిగామ డిసెంబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి: కె.వి. ఆర్ కళాశాలలో 1976-79సంవత్సరంలో బీకాం చది విన పూర్వ విద్యార్థులు 4వ తేదీన కాకతీయ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీలో 43 సంవత్సరాల తర్వాత తిరిగి క లుసుకున్నారు. ఈ సమావేశంలో కలిసిన పూర్వ వి ద్యార్థులు కళాశాల జీవితంలో వారి స్మృతులను జ్ఞా పకము చేసుకొనుచూ వారి తదుపరి జీవితంలో స్థిర పడటానికి పురోగతి సాధించడానికి ఈ కళాశాలలో వారు నేర్చుకున్న కొన్ని విషయాలు ఎలా దోహదపడ్డా యో సహచరులతో పంచుకున్నారు.. ఈ కలయిక వారి జీవితాలలో ఒక మధుర స్ఫూర్తిగా నిలిచిపో తుందని ముక్తకంఠంతో చెప్పారు అనంతరం వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఎంతో గొప్పగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సన్మాన గ్ర హీతలైన కేజీ తిలక్, వి ఎస్ పి, టీ. కోటేశ్వరరావు, చ క్రధరరావు , సుబ్బారావుకి పుష్పగుచ్ఛాలతో హర్షధ్వా నుల మధ్య సన్నాయి మేళాల మధ్య సన్మాన కార్యక్ర మం నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమాన్ని నిర్వ హించిన కాపా రవీంద్రనాథ్,, శ్రీరామచంద్రమూర్తి,శర్మ, రాజగోపాల్ రావు కి కృతజ్ఞతలు తెలియపరిచారు.

## జక్కులూరి గురవయ్యకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన బొల్లా రామకృష్ణ



పెనుగంచిప్రోలు డిసెంబర్ 4 ప్రజాపాలన ప్రతినిధిమం డలపరిధిలో ముచ్చింతల గ్రామంలో జక్కులూరి పెద్ద మార్క్ కుమారుడు జక్కులూరి గురువయ్య (బన్నీ) ఆరోగ్యం బాగోలేక ఆపరేషన్ చేయించుకొని వచ్చిన విషయం తెలుసుకొన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లజా ల రాజుగారు కొమ్మినేని సత్యనారాయణ ద్వారారా ష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామ కృష్ణ వారిగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలు సుకున్న అలాగే (5,000/-) రూపాయలను ఆర్థిక స హాయం అందించారుఈ కార్యక్రమంలో నల్లజాల భా ర్గవ్ మన్యం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోనేటి శ్రీనివాస్ రావు దశ దిన కర్మకు హజరైన డా.చదలవాడ



రొంపిచర్ల ప్రజాపాలన ప్రతినిధి(డిసెంబర్4): పల్నాడు జిల్లా,రొంపిచర్ల మండలం: మునమాక గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోనేటి శ్రీనివాస్ రావు ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందారు.ఆదివారం నిర్వహించిన దశ దినకర్మకు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చారు.కోనేటి శ్రీను కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెన్న బాలకోటి రెడ్డి,మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి,మన్నన్ షరీఫ్,కొల్లి బ్రహ్మయ్య,చిరుమామిళ్ల బ్రహ్మయ్య,చల్లా సుబ్బారావు,పులిమి రామిరెడ్డి, షేక్ మాబు,అడుసుమల్లి అప్పారావు,నన్ను అక్బర్, డా.లక్కిరెడ్డి,అనిల్ మరియు గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి



జగ్గంపేట మండలంలోని మల్లిశాల గ్రామ శివారు రహస్యంగా పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై శివకుమార్, జగ్గంపేట ఎస్ ఐ టి. రఘునాథ రావు, కాకినాడ ఏఎన్ఎస్ సిబ్బంది , జగ్గంపేట పోలీస్ సిబ్బందితో శనివారం రాత్రి పేకాట శిబిరంపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదుగురు పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి లక్ష 73 వేల ఎనిమిది వందల పన్నెండు(1,73,812) రూపాయల నగదుతో పాటు ఏడు సెల్ ఫోన్లు మరియు ఐదు మోటర్ సైకిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు జగ్గంపేట ఎస్సై రఘునాథరావు తెలిపారు. ఈ పేకాట శిబిరానికి సంబంధించి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా మరో ఏడుగురు వ్యక్తులు పరారీ అయ్యారని వారిపై కూడా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. పట్టుబడ్డ పేకాట రాయులను రేపు ఉదయం కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందన్నారు.

## కమనీయం... కొవ్వలి ఇంట హెూమం



నరసాపురం, డిసెంబర్ 4 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణ ప్రముఖుడు, నియోజవర్గ తెదేపా నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు నివాసం ఆదివారం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. స్థానిక 7వ వార్డులోని కొవ్వలి రామ్మోహన్ నాయుడు నివాసంలో ఆదివారం అయ్యప్ప స్వామి పడిపూజ, గణపతి హెూమాలను వేద పండితుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. కొవ్వలి రామ్మోహన్ నాయుడు శిరీష దంపతులు వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి హెూమం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలోని అయ్యప్ప, గోవింద స్వాములు, భవాని మాలదారులు, పట్టణ ప్రముఖులు, నియోజకవర్గానికి చెందిన విద్య, వైద్య, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులు, పట్టణ ప్రజలు ఈ గణపతి హెూమం కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరై హెూమాన్ని సందర్శించి తీర్థప్రసాదాలను, అన్న ప్రసాదాలను స్వీకరించారు. కొవ్వలి రామ్మోహన్ నాయుడు దంపతులకు ఆశీస్సులు అందజేశారు. రాత్రి 7 గంటల నుండి రామ్మోహన్ నాయుడు నివాసం వద్ద ఆచంటకు చెందిన గురుస్వామి శివ ఆధ్వర్యంలో శబరిమలై ఆలయంలో నిర్వహించే విధంగా అయ్యప్ప స్వామికి తాంత్రిక పూజ, పడిపూజ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి గంగా యమునా నదుల జలాలతో అభిషేక కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పేరుపాలెంకు చెందిన మణికంఠ సేవా సమాజం, విజయవాడకు చెందిన కె.సుబ్బు స్వామి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని అత్యంత వేడుకగా శ్రవణానందకరంగా నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి అయ్యప్ప, గోవింద స్వాములు, భవానీలు భారీ సంఖ్యలో హాజరై గణపతి హెూమం, అయ్యప్ప స్వామి పడిపూజ, భజన కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలను, భిక్ష, అల్పాహారాలను స్వీకరించారు.

## తెదేపా ఆధ్వర్యంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి



నరసాపురం, డిసెంబర్ 4 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆదివారం నరసాపురం మండలం గొంది గ్రామంలో నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నేతలతో కలిసి గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ఆయన తెలిపారు. అనంతరం పొత్తూరి రామరాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను చూసి పేద, మధ్య తరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ ఇదేంఖర్మ మనకు అని బాధపడుతున్నారని విమర్శించారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందిన రాష్ట్రం జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక అభివృద్ధిలో కుంటుపడి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, సరైన మౌలిక సదుపాయాలు లేక ఇదేంఖర్మ మన రాష్ట్రానికి అంటూ పల్లెలు, పట్టణాలలోని ప్రజలు అంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ ప్రతిపక్షంలో ఉండగా నిలకడగా ఉన్న విద్యుత్తు ధరలను తగ్గిస్తామని చెప్పి ఇప్పుడు అధికారం చేపట్టాక విద్యుత్ ధరలను పెంచడం చూసి ఆక్వా, వ్యవసాయ రంగాల రైతులు ఇదేం ఖర్మ మనకు అని రోధిస్తున్నారని నిరుద్యోగులు జగన్ మోహన్ రెడ్డిని నమ్మి అందలం ఎక్కిస్తే ఒక్క ఉద్యోగానికి కూడా నోటిఫికేషన్ ఇవ్వకుండా వారిని ఈ మూడున్నర సంవత్సరాలలో నిట్ట నిలువునా ముంచడంతో ఇదేం ఖర్మ అంటూ విలపిస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు వాతాడి ఉమామహేశ్వరరావు, గుబ్బల నాగరాజు, సంధి నరసింహారావు, కొల్లు పెద్దిరాజు, నక్కా ఆనంద్, కడిమి ప్రవీణ్ కుమార్, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారులను ఆక్రమించుకుని నిర్మాణాలు జరుపుకుంటున్న పెట్రోల్ బంక్ యజమానులు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.:కాకినాడ జిల్లా. జగ్గంపేట నియోజకవర్గం.జాతీయ రహదారి 16 నెంబర్లలో గల జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామవరం నుంచి బూరుపూడి వెళ్లే జాతీయ రహదారి మధ్యలో ఇటీవల కొత్తగా ఏర్పాటు చేసిన పెట్రోలు బంకు వారు జాతీయ రహదారిని తమ స్వాధీనంలో తీసుకొని తనకు ఇష్టం వచ్చిన రీతిలో మార్గాలను ఏర్పాటు చేసుకోవడం ఎంత వరకు సమంజసం అని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రోడ్డు మధ్య కొంత భాగం వదిలిన తర్వాత అప్రోచ్ రోడ్ ఇచ్చుకుని పెట్రోల్ బంకుకు మార్గం ఏర్పాటు చేసుకోలేని జాతీయ రహదారి పక్కనే అప్రోచ్ గోడలు నిర్మించడం ఎంతవరకు సాధ్యం అని రాత్రి సమయాలలో వేగంగా వచ్చే వాహనాలు వీటిని ఢీకొంటే ప్రాణాలకే ప్రమాదకరమని పలు వాహనదారులు నోటీమాట కనబడుతూఉంది ఈ బంకు ప్రస్తుతం ఇంకా ప్రారంభం కాలేదు ప్రారంభమైన నాట్ నుంచి లోపలికి వెళ్లి బయటికి వచ్చే వాహనాలు నేరుగా జాతీయ రహదారిపై రాకపోకలు సాగించడంతో వెనక నుంచి వచ్చే వాహనాల కనపడకపోవడంతో అనేక ప్రమాదాలు సంభవించడానికి అవకాశం ఉంది కాబట్టి దీనికి అనుమతులు ఏ విధంగా ఇచ్చారు ఎలా ఇచ్చారు అన్నదానిపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టకపోతే ఇక్కడ జరిగే ప్రమాదాలకు బొంకువార లేదా జాతీయ రహదారి అధికారుల అన్నది ప్రశ్నార్థన మిగిలిపోయే పరిస్థితి భవిష్యత్తులో ఉన్నదని పలువులో వాహనదారులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి వారు ఇప్పటికి కొన్ని చోట్లా జాతీయ రహదారి అనుకుని ఉన్న దుకాణదారులను.కాళీ చెయంచి రహదారి వెనక్కి మారుస్తున్నారు. అటువంటిది.రామవరం నుంచి బూరుగుపూడి వెళ్లే రహదారిలో రోడ్డుకు అడ్డు లేకుండా వెనక్కి ఎందుకు కట్టడం లేదని..వాహనదారులు వాపోతున్నారు. బాంక్ కట్టడానికి. పర్మిషన్ ఉందా.. ఉంటే చూపించండి. ఇక్కడ ప్రమాదాలు జరిగితే ఎవరు పట్టించుకుంటారు. మురారి గ్రామం నుంచి కొత్తగా నిర్మించిన బాంక్ లు ఎక్కడ కూడ రోడ్డు మీదకి తప్ప లోపలికి లేని పరిస్థితి.అధికారులు ఎమ్ చేస్తున్నారు. ప్రమాదం జరిగేంత వరకు. అధికారులు స్పందించారా. అని.. అధికారులు జేబులు నింపుకుని పర్మిషన్ ఇచ్చారా అని గ్రామస్తులు. వాహనాదారులు వాపోతున్నారు

## ఆంధ్ర ప్రదేశ్ లో తెలుగుదేశానికి ప్రజలందరూ కలిసి పూర్వవైభవం తేవాలి: తెలుగుదేశం రాష్ట్ర నాయకులు నల్లపాటి రాము



పల్నాడు జిల్లా నరసరావుపేట. డిసెంబర్ 4 (ప్రజా పాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీకి పూర్వవైభం తేవాలి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ అని అన్నారు. నరసరావుపేట పట్టణంలో 7వార్డు ఇస్లాం పేటలో "ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి"కార్యక్రమంలోనరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు తో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శి నల్లపాటిరామచంద్ర ప్రసాద్ (రాము ) పాల్గొని మాట్లాడుతూజగన్ పాలనలో రాష్ట్ర భవిష్యత్ అంధకారంలో కూరుకుపోయి తెలుగుతల్లి కన్నీరు పెడుతుంది...పూర్వవైభవం తీసుకొచ్చే బాధ్యత ఆంధ్ర రాష్ట్ర ప్రజలదే "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి "పోరాటంలో చంద్రబాబు తో భాగస్వాములయ్యి చేయి చేయి కలిపి నూతనాధ్యాయానికి శ్రీకారం చుట్టాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ అన్నారు మూడున్నరేళ్ల పాలనలో ఒక్క ఛాన్స్ అంటూ అరాచకపు పాలనతో రాష్ట్రాన్ని చిమ్మచీకట్లలోకి నెట్టి వికృత క్రీడకు తెరలేపారని "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంతో " తిరిగి తెలుగుదేశం పార్టీ తోనే మన రాష్ట్ర పురోగతి అని యావత్ రాష్ట్ర ప్రజానీకం ఒక్కసారి ఆలోచన చేయాలనికోరారు...౹9261292612 నంబరుకు మిస్ కాల్ ఇవ్వటంతో మీ సమస్యలను తెలుగుదేశం పార్టీ దృష్టికి తెచ్చిన వారవుతారని అన్నారు.. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలలో మంచినీటి సమస్యను లేకుండా చేస్తాం: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 4 (ప్రజా పాలన ప్రతినిధి.) రాగిపాడు ఎస్సీ కాలనీల లో మంచినీటి సమస్య లేకుండా 84 లక్షలతో పైపులైను ఏర్పాటు చేసి రెండు నెలల్లో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారురావిపాడు గ్రామానికి 34 కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలను అందించి అభివృద్ధి చేసి చరిత్ర .నరసరావుపేట మండలం రావిపాడు గ్రామం ఎస్సీ కాలనీలో 99 వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం సాయంత్రం రావిపాడు గ్రామం ఎస్సీ కాలనీ లో పర్యటించారు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కాలనీ కి విచ్చేసిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఇంటింటికి వెళ్లి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. అభిమాన నేతపై ప్రజలు పూల వర్షం కురిపించి.. మంగళ హారతులతో తమ ప్రేమను తెలియజేశారు.మూడేళ్ల జగనన్న పాలనలో జరిగిన మేలును ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాగిపాడు గ్రామాన్ని 34 కోట్ల రూపాయలతో సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు రెండు సచివాలయాలు రెండు రైతు భరోసా కేంద్రాలు రెండు విలేజ్ క్లినిక్లు రెండు సబ్ స్టేషన్లు ఓకే కాంపౌండ్లో ఏర్పాటు చేశామని ప్రజలకు ఇబ్బందులు కలక్కుండా చూస్తున్నామని అన్నారు ఐదు కోట్ల 19 లక్షల రూపాయలతో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసి పైపులైను ద్వారా ప్రజలకు మంచినీటి మీ అందిస్తున్నట్లు తెలిపారు ఇప్పటికే దళిత కాలనీలో 475 పట్టాలను మంజూరు చేశామని ఇంకా 50 మంది ఇళ్ల పట్టాలు లేవని కోరారని వాటిని కూడా త్వరలో మంజూరు చేస్తామని తెలిపారు అర్ధరాత్రి పూట చంద్రబాబు దొంగల పోలవరం పోయాడని అన్నారు రాజశేఖర్ రెడ్డి తెచ్చిన డ్యామ్ అని మధ్యలో చంద్రబాబు వచ్చాడని మధ్యలోనే వెళ్లిపోయాడని మళ్లీ జగన్మోహన్ రెడ్డి వస్తాడని పోలవరం పూర్తి అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిలితెలుగు యువత కమిటీలో తుపాటి విష్ణుకి చోటు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 4 (ప్రజా పాలన ప్రతినిధి) తెలుగుదేశం పార్టీ అనుబంధమైన తెలుగు యువత నరసరావుపేట పార్లమెంట్ కమిటీలో నరసరావుపేట నియోజక వర్గానికి చెందిన టీడీపీ యువ నాయకుడు తుపాటి విష్ణుకి చోటు కల్పించారు.నరసరావుపేట పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధిగా నరసరావుపేట పట్టణానికి చెందిన విష్ణు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన విష్ణు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబును మర్యాదపూర్వకంగా కలిశారు.విష్ణు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకాన్ని ఉంచి అప్పగించిన బాధ్యతలకు తగిన న్యాయం చేస్తామని అన్నారు. ప్రత్యేకించి డా??చదలవాడ అరవింద బాబు నాయకత్వంలో వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వల్లెపు నాగేశ్వరరావు,కొల్లి బ్రహ్మయ్య,చల్లా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన నల్లపాటి రామచంద్ర ప్రసాద్



పల్నాడు జిల్లా నరసరావుపేట .డిసెంబర్ 4 (ప్రజా పాలన ప్రతినిధి) నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం మునమాక గ్రామంలో ఇటివలే మరణించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోనేటి శ్రీనివాసరావుగారి పెద్ధకర్మ కార్యక్రమంలో పాల్గొని అయన చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులు అర్పించిన తెలుగుదేశంపార్టీరాష్ట్రకార్యదర్శి నల్లపాటిరామచంద్రప్రసాద్(రాము) ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు టీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు అడుసు మల్లి అప్పారావు మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ సేవలను చాలా సులభతరంగా సైబర్ నేరగాళ్ల హ్యాక్ చేస్తున్నారు



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్.4.పాయింట్ ఆఫ్ సేల్ లావాదేవీల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ ఐపీఎస్ జిల్లా ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్పీ ఆదివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పిఓఎస్ మోసాల గురించి మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో మనలో చాలా మంది డిజిటల్ చెల్లింపులు చేయడానికి డెబిట్, క్రెడిట్ కార్డ్లను ఉపయోగిస్తున్నారు అన్నారు. డిజిటల్ చెల్లింపులు చేయడానికి తమ కార్డులను ఉపయోగించే వారి సంఖ్య పెరగడంతో, ఆ తరహా మోసాలకు పాల్పడే వారి సంఖ్య కూడా పెరుగుతున్నాయన్నారు. మీకార్డు స్వైప్ చేసినపుడు సైబర్ నేరగాళ్లు మీ డేటాను క్లోన్ చేసి మరో కార్డు తయారు చేస్తారన్నారు. మీ క్రెడిట్ లేదా డెబిట్ కార్డు స్వైప్ చేసినప్పుడు అక్కడ అంతకుముందే సైబర్ నేరగాళ్ళ ఏర్పాటు చేసిన స్కిమ్మర్‌లోకి మీ డేటా వెళ్తుందని, వారు క్షణాల్లో ఖాతాదారుల వేలాది రూపాయలు స్వాహా చేస్తారని తెలిపారు. అప్రమత్తతో మాత్రమే డిజిటల్ మోసాలను అరికట్టవచ్చునన్నారు.క్రెడిట్, డెబిట్ కార్డు స్కిమ్మింగ్ మోసాలు ఎక్కువుగా ఏటీఎంలు, హోటళ్లు, రెస్టారెంట్లు, పెట్రోలు బంక్‌లు, మెడికల్ షాపులు, షాపింగ్ మాల్స్, సూపర్ మార్కెట్ లలో జరుగుతాయి. ఎక్కడైనా కార్డుతో స్వైప్ చేసేటప్పుడు స్వయంగా కార్డును స్వైప్ చేసుకొని, పిన్ నెంబర్ ఎంటర్ చెయ్యాలని, ఇతరులకు పిన్ నెంబర్ చెప్పకూడదన్నారు.కార్డ్ స్వైప్ చేసేటపుడు క్లోనర్ల ఉన్నాయేమో తనిఖీ చేసుకోవాలన్నారు. పిన్ ఎంటర్ చేసేటప్పుడు ఎవరికీ కనిపించకుండా చేతిని అడ్డంగా పెట్టుకోవాలన్నారు.ఇప్పుడు అందరి దగ్గర చిప్ కార్డులు ఉన్నాయి కాబట్టి. స్వైప్ చేయాల్సిన అవసరం ఉండదు. కార్డును పీఓఎస్ మెసీన్‌లో ఇన్సర్ట్ చేస్తే చాలునన్నారు. ఏటీఎంలో డబ్బులు డ్రా చేసే ముందు స్కిమ్మర్ డివైజ్ ఉంచారేమో ఒకసారి పరిశీలించాలన్నారు.ఏటీఎం పిన్ ఎంటర్ చేసే కీ ప్యాడ్‌ను పరిశీలించాలని, అక్కడ పిన్ తెలుసుకునేందుకు నేరగాళ్లు నకిలీ కీ ప్యాడ్ ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందన్నారు.ఎవరైనా కాల్ చేసి బ్యాంకు అధికారులమని పిన్ నెంబర్ చెప్పమని అడిగితే అప్రమత్తంగా వ్యవహారించాలన్నారు. మీ కార్డు నంబరు, పిన్, సీవీవీ, యూజర్ ఐడీ, పాస్‌వర్డు ఎవరికీ చెప్పవద్దన్నారు.ఒకవేళ మీరు పాయింట్ ఆఫ్సేల్ లావాదేవీలు ద్వారా మోసపోతే సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## పురాతన దేవాలయాల పునరుద్ధరణకు కృషి చేస్తాం: టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి



రొంపిచర్ల ప్రజాపాలన ప్రతినిధి(డిసెంబర్4): పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం:రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో ఉన్న పురాతన దేవాలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం కృషి చేస్తుందని టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రొంపిచర్లలో ఆదివారం టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో 2.20 కోట్లరూపాయలతో నిర్మించనున్న టిటిడి కళ్యాణ మండపం నిర్మాణమునకు, శ్రీ మదన వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్థానిక బొడ్డు రాయి సెంటర్ లో గల శ్రీ తిరుపతమ్మ తల్లి ఆలయ ఆవరణలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 2000 పురాతన ఆలయాల పునరుద్ధరణ చేయాలని టిటిడి నిర్ధారించిందని అన్నారు. ఇప్పటి వరకు సుమారు 600 ఆలయాలు పునరుద్ధరణ చేయటం జరిగిందని అన్నారు. మిగిలినవి సంవత్సరములోపు పూర్తి చేస్తామని అన్నారు. నరసరావుపేట నియోజకవర్గమునకు గుండె కాయలాంటి ఈ మండల కేంద్రములో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణమునకు శంకుస్థాపన చేయటం తనకెంతో ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలమేరకు ఈ గ్రామంలో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ నియోజకవర్గ శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు టిటిడి కళ్యాణ మండపం నిర్మాణము కొరకు తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని అన్నారు. వారి అభ్యర్ధన మేరకు ఈ గ్రామంలో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. సాధ్యమైనంత త్వరగా కళ్యాణ మండపం నిర్మాణ పనులు పూర్తి చేసి గ్రామస్తులకు అందుబాటులో తీసుకురావాలని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్ కు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించి అండగా నిలవాలని ఆయన కోరారు. నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామంలో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణమునకు సహకరించిన టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో వచ్చే ఏడాది జూన్ నాటికి కేంద్రీయ విద్యాలయమును అందుబాటులోకి తీసుకుని వస్తామని అన్నారు. అదే విధంగా జలమిషన్ స్కీమ్ ద్వారా గ్రామంలో 4కోట్ల రూపాయల నిధులతో ఇంటింటికి కుళాయి ద్వారా మంచి నీటిని పంపిణీ చేస్తామని అన్నారు. నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ గ్రామంలో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణ పనులు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొరకు పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్ కు ఆదరించాలని ఆయన కోరారు. ఇంకా ఈ సభలో వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ప్రసంగించారు. అనంతరం మండలంలో బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో పర్యటించి టిటిడి నిధులతో నిర్మించనున్న కళ్యాణ మండపం నిర్మాణమునకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ పచ్చవ రవీంద్రబాబు, గ్రామ సర్పంచ్ తిప్పగుడిశ జయమ్మ, ఎంపిటిసి తన్నీరు శ్రీనివాసరావు, వి.ఆర్. ఓ పడాల సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ గెల్లి చినకోటిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గెల్లి సుబ్బారెడ్డి, వైసిపి మండల సీనియర్ నాయకులు చపారపు గోపాలరెడ్డి, మండల నాయకులు గెల్లి కోటిరెడ్డి ,గెల్లి బ్రహ్మారెడ్డి, పల్లెల మల్లికార్జునరెడ్డి, కల్లి మస్తాన్ రెడ్డి, అన్నెం పున్నారెడ్డి, పల్లకి అంజనారెడ్డి, కురుగంటి శ్రీనివాసరెడ్డి, గజ్జల ముసలారెడ్డి, చీమల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సిఐగా ఎంపికైన ఉపసర్తి తిరుపతయ్య



రొంపిచర్ల ప్రజాపాలన ప్రతినిధి(డిసెంబర్4):పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం: నల్లగార్లపాడువాసి ఉపసర్తి తిరుపతయ్య ఇప్పటికే 8రకాల కేంద్ర ప్రభుత్వాలకు ఎంపికై ప్రస్తుతం కేంద్ర ఎక్సైజ్ డిపార్టుమెంట్ లో సిఐ గా బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో ఈ రోజు నల్లగార్లపాడులోని అంబేద్కర్ నగర్ లో దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు డా?గోదా రమేష్ కుమార్ ఆధ్వర్యంలో దుశ్శాలువాను కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముందుగా తిరుపతయ్య అంబేద్కర్ నగర్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయనపై పూలవర్షం కురిపిస్తూ పరిశుద్ధ పౌలు లూథరన్ దేవాలయంలో ప్రత్యేక ప్రార్ధన చేయించారు.అనంతరం జరిగిన సమావేశంలో తిరుపతయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో గిరిజనులలో పుట్టిన తాను ఎంతో కష్టపడి చదువును ఇష్టంగా పట్టుదలతో చదివి ఆంధ్రాబ్యాంక్ ఉద్యోగిగా,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగిగా,ఆంధ్రప్రగతి బ్యాంక్ లో ఉద్యోగిగా,ఇండియన్ బ్యాంక్ ఉద్యోగిగా,పోస్టల్ డిపార్టుమెంట్ లో ఉద్యోగిగా పనిచేసి స్టాఫ్ సెలక్షన్స్ లో జిఎస్టీ సెంట్రల్ ఎక్సైజ్ డిపార్టుమెంట్ లో సిఐ గా చేరబోతున్న ప్రస్తుత తరుణంలో స్టాఫ్ సెలక్షన్స్ లో కస్టమ్స్ ఆఫీసర్ గా ఉద్యోగం వచ్చిందని యువత అంతా కష్టపడి చదివితే ఉద్యోగాలు సంపాదించడం కష్టమేమీకాదన్నారు.అనంతరం గ్రామస్తులందరూ తిరుపతయ్యను ఆయన కుటుంబ సభ్యులను అభినందించారు.అనంతరం డా?గోదా రమేష్ కుమార్ మాట్లాడుతూ తిరుపతయ్యను యువత ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదించాలని తిరుపతయ్య నల్లగార్లపాడు వాసి కావడం పల్నాడు జిల్లాకే గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో కె.రాజేష్,కె.ఏసుబాబు, పి.నరేంద్ర,గోదా సందీప్ కుమార్,గోదా వజ్రబాబు,నల్లూరి సామేలు,జె.సందీప్,గోదా రామారావు తదితరులు పాల్గొన్నారు.


## ఇరిగేపల్లి ఎంపీపీ స్కూల్లో నాడు నేడు ద్వారా అదనపు గదులు ఏర్పాటుకు శంకుస్థాపన



దాచేపల్లి ప్రజా పాలన న్యూస్: పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని ఇరిగేపల్లి ఎంపీపీ పాఠశాల నందు నాడు నేడు ద్వారా అదనపు గదులు ఏర్పాటుకు శంకుస్థాపన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి నగర కమిషనర్ శ్రీవిద్య పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీవిద్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాడు నేడుతో పాఠశాలల్లో రూపురేఖలు మార్చి భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని అన్నారు. భవిష్యత్తు ఉండాలంటే అది చదువుతోనే సాధ్యపడుతుందని నేటి సమాజంలో విద్యను కూడా ఖర్చుతో కొనుక్కోవాల్సి వస్తుందని తద్వారా తల్లిదండ్రులకు పిల్లలను చదివించే స్తోమత లేకపోవడంతో వారి చదువు మధ్యలోనే నిలిపివేస్తున్నారని అన్నారు.ప్రతి పిల్లవాడు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, నాడు స్కూల్ ఆ పరిస్థితి నుండి నేడు స్కూల్ అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని దానిలో భాగంగా ఎంపీపీ స్కూల్లో నాడు నేడు ద్వారా 46 లక్షలతో నిర్మించే అదనపు గదుల శంకుస్థాపన కార్యక్రమం జరిగిందని స్కూలు నిర్మాణం అతి త్వరగా నాణ్యతతో నిర్మించి విద్యార్థులకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని,విద్య అందే విధంగా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మున్సిపల్ ఛైర్మన్ షేక్ మస్తాన్ బి ఖాదర్ బాషా,మాజీ ఎంపీపీ కొప్పుల సాంబయ్య ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివాని, వైస్ ఛైర్మన్ విజయ్, 19 వ వార్డు కౌన్సిలర్ మందపాటి సౌజన్య వీరారెడ్డి, 18 వ వార్డు కౌన్సిలర్ శశిదేవి వెంకట రెడ్డి,మాజీ కన్వీనర్ జాకీర్ హుస్సేన్, గద్దల వేదమని,మాజీ ఎంపిటిసి మాతంగి రాంబాబు,పాఠశాల హెచ్ఎం గుండా శ్రీనివాసరావు,యు పి ఆర్ డి నాగేండ్ల రత్నం, సచివాలయ సెక్రెటరీ అనిత, చింతమల్ల వెంకటేశ్వర్లు పిసిసి ఛైర్మన్ బత్తుల కాసులు, పప్పుల ఆంజనేయులు, గాలి మనోజ్ కుమార్, పప్పుల వీరాస్వామి,పప్పుల వెంకటేశ్వర్లు, పప్పుల సుందర్రావు,బత్తుల ఆనందరావు, మేడికొండ రాజశేఖర్, మద్దెల సామేలు, పప్పుల బాబురావు, మేరుగ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## చీరాల 108 వాహన సేవలు భేష్.. ఉన్నతాధికార్ల ప్రశంస

**108 సేవల రికార్డులను తనిఖీ చేసిన, హైదరాబాద్ అరబిందో హెడ్ఆఫీస్ అధికారులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పనితీరు బాగుందంటూ, సిబ్బందికి అభినందన**




చీరాల, డిసెంబర్ 04, ప్రజాపాలన : చీరాల ఏరియా వైద్యశాల ఆవరణలోని, 108 అంబులెన్స్ వాహన సేవలను, కార్యాలయ రికార్డుల ను, హైదరాబాద్ అరబిందో హెడ్ ఆఫీస్ నుంచి వచ్చిన ఉన్నతాధికారులు తనిఖీ చేశారు. చీరాల 108 అంబులెన్స్ వాహన సేవలు, భేషుగ్గా ఉన్నాయంటూ, సిబ్బందిని అభినందిస్తూ కితాబిచ్చారు. రికార్డులను నిర్వహణ బాగుందంటూ అభినందించారు. వాహన సేవలు అందించే విధానం, రికార్డ్ నిర్వహణతీరు పట్ల, సంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీలకు వచ్చినవారిలో, హైదరాబాద్ అరబిందో హెడ్ ఆఫీస్ ఫ్లీట్ మేనేజర్స్ ప్రసాద్ రాజు, అరుణ్ కుమార్ లు ఉన్నారు. కార్యక్రమంలో 108 పైలెట్ ఎం.శ్రీనివాస్, ఈఎంటి కె.సురేష్,తదితరులు ఉన్నారు.

## రాజమండ్రిలో శుభకార్యానికి హాజరైన చీరాల వైసిపి ఇంచార్జ్



చీరాల, డిసెంబర్ 04, ప్రజాపాలన : రాజమండ్రిలోని బార్లపూడి కళ్యాణమండపంనందు జరుగుతున్న, చీరాలలోని ప్రముఖ విద్యాసంస్థ, వి జ్ఞానభారతి జూనియర్‌కళాశాల సెక్రటరీ, మేజర్ తోటరోశయ్య మనమరాలైన, నిత్యశ్రీ నూతన వస్త్రాలంకరణ మహోత్సవ వేడుకలలో, వై యస్సార్సీపి చీరాల నియోజకవర్గఇన్చార్జ్ కరణం వెంకటేష్‌బాబు పాల్గొన్నారు.నూతన వస్త్రాలంకరణ మహోత్సవవేడుకలలో పాల్గొని, చిన్నా రి నిత్యశ్రీని ఆశీర్వదించారు. కార్యక్రమంలో వైసిపి ఇంచార్జ్ వెంకటేష్ తో పాటు, వి ఆర్ ఎస్ అండ్ వై ఆర్ ఎన్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ మన్నేపల్లి బ్రహ్మయ్య దంపతులు, విజ్ఞానభారతి, విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలప్రతినిధులు, ఆయారంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

## గుంటూరులో శుభకార్యానికి హాజరైన చీరాల ఎమ్మెల్యే బలరామ్



చీరాల, డిసెంబర్ 04, ప్రజాపాలన : గుంటూరులో జరుగుతున్న, కాకుమాను శ్రీనివాసరావు- శైలజ దంపతుల కుమార్తె హిమజ వివాహ వేడుకల్లో చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పాల్గొన్నారు. వైఎస్సార్ సిపి గుంటూరు జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, రాష్ట్ర అధికారప్రతినిధి బత్తుల బ్రహ్మానందరెడ్డి తదితరులతో పాటు, వివాహవేడుకలలో పాల్గొని, వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో ఆయారంగాల ప్రముఖులు, వివిధహోదాలలో ఉన్న నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్వర్యంలో గేట్ టూగేదర్




ప్రజా పాలన,విస్సన్నపేట: విస్సన్నపేట, రెడ్డిగూడెం, చాట్రాయి మండలాలకు చెందిన మాదిగ ఎంప్లాయ్స్ అధ్వర్యంలో ఆదివారం ఏ.కొండూరు రోడ్లోని మామిడి తోట లో గెట్ టుగెదర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. పిల్లలకు అటల పోటీలు నిర్వహించారు. అనంతరం భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బటన్లు నొక్కడం తప్ప చేసేందేమీ లేదు..

(మొదటి పేజీ తరువాయి)

ఆ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా పక్కన పెట్టిందని మండిపడ్డారు. ప్రకాకం జిల్లాలో నిమ్స్ ఏర్పాటు వల్ల మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు వాటంతటవే వస్తాయని, దీని ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగయ్యేవని చెప్పారు. కానీ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం వల్ల జిల్లా అభివృద్ధిలో వెనకబడి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.బటన్ నొక్కడం, భజన చేయడం తప్పా రాష్ట్రంలో అభివృద్ధి ఏమీ లేదు. రాష్ట్రానికి కొత్తగా చేసిందేమీ లేదు. తాగు, సాగునీటి సమస్యలు ఇప్పటికీ అలాగే ఉన్నాయి. వెలిగొండ ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో అర్థంకాని పరిస్థితులు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.1,500 కోట్లు కావాలి. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వని ప్రభుత్వం కోట్లు ఖర్చుపెట్టి ప్రకటనలు ఇస్తోంది. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టునూ విస్మరించారు. బీజేపీ అధికారంలోకి వస్తేనే ఈ సమస్యలన్నీ తీరతాయి. జీవీఎల్ నరసింహారావు, బీజేపీ ఎంపీ

మరోవైపు.. ఢిల్లీ మద్యం కేసులో దోషులు ఎంతటివారైనా శిక్ష తప్పదని హెచ్చరించారు. సౌత్ ఇండియన్స్ పై నార్త్ ఇండియన్స్ కుట్ర చేస్తున్నారన్న వార్తలను ఆయన ఖండించారు. అసత్య ప్రచారం చేస్తూ అసలు విషయాన్ని పక్కన పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ కేసులో విచారణ జరుగుతున్న కొద్దీ కఠోర వాస్తవాలు బయటపడుతున్నాయని జీవీఎల్ స్పష్టం చేశారు.

# 2024 లక్ష్యంగా రాజకీయ అడుగులు...

విజయవాడ, డిసెంబర్ 4, :ఏపీ రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతూ కుతూహలంతో కూడిన ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ఏడాదిన్నర సమయం ఉండగానే తాము చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ళేందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వరుస కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అదే సమయంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రధాన ప్రతిపక్ష పార్టీలు పోటాపోటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల్లో విస్తృతంగా పర్యటించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్.. వచ్చే ఎన్నికల్లో సింగిల్ హ్యాండ్‌తో అధికారం చేపట్టే సత్తా వున్నా విపక్షాలను కలుపుకుని, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా చేసి.. వైసీపీని గద్దె దింపుతానని హూంకరించారు. పవన్ కల్యాణ్ పర్యటన అలా ముగిసిందో లేదో ఇటు టీడీపీ అధినేత చంద్రబాబు రంగంలోకి దిగారు. 'ఇదేం ఖర్మరా.." అంటూ తనదైన శైలిలో ప్రభుత్వాన్ని ఎండగడుతూ జిల్లాల పర్యటన మొదలు పెట్టారు. రోడ్ షోలలో చంద్రబాబు ప్రసంగాలు తన ఒరిజినల్ స్టైల్‌కి భిన్నంగా సాగుతుండడం విశేషం. ఇలాంటి ప్రభుత్వం అధికారంలో వుండడం రాష్ట్రం చేసుకున్న ఖర్మ అన్న సందేశాన్ని చంద్రబాబు ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం కూడా గత మూడున్నరేళ్ళలో చేపట్టిన కార్యక్రమాలను, ప్రకటించిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాల పేరిట ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటి, రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్‌కే రోజా సెల్వమణి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తున్నారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ఎక్కడ జరిగినా రోజా తనదైన శైలిలో పాల్గొంటున్నారు. విద్యార్థినులతో కలిసి స్టెప్పులేస్తూ వారిని ఉత్సాహపరుస్తున్నారు. తాజాగా రాజమహేంద్రవరంలోనూ ఆమె డ్యాన్స్ చేసి ప్రేక్షకులను ఉత్తేజ పరిచారు. శ్రీ వెంకటేశ్వరా ఆనం కళాకేంద్రంలో జగనన్న స్వర్ణోత్సవ సంబరాలలో ఆమె పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి సంబరాలను ప్రారంభించారు. దీనిలో భాగంగా ఒక చిన్నారి జానపద నృత్యానికి స్టెప్పులు వేస్తుండగా ఆ బాలికతో కలిసి రోజా ఇలా కాసేపు చిందులేశారు. పనిలో పనిగా విపక్ష నేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై విరుచుకుపడ్డారు. ఇలాంటి నేతలుండడం ఏపీ చేసుకున్న ఖర్మ అంటూ తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు రోజా. షెడ్యూలు ప్రకారమే జరిగితే 2024 ఏప్రిల్, మే నెల్లో ఏపీ అసెంబ్లీకి ఎన్నికలొస్తాయి. ఓ ఆరు నెలల ముందు ఎన్నికల మూడ్ రావడం సహజంగా చూస్తుంటాం. కానీ ఏపీలో ఏడాదిన్నర ముందే ఆ వాతావరణం ఏర్పడుతోంది. ఓ వారం ప్రభుత్వ కార్యక్రమాల హడావిడి కనిపిస్తే.. రెండోవారం పవన్ కల్యాణ్, మూడో వారం చంద్రబాబు, నాలుగోవారం బీజేపీ ఇలా వరుస రాజకీయ కార్యక్రమాలు కొనసాగుతు న్నాయి. మరోవైపు జనం చెంతకు చేరేందుకు పాలక, ప్రతిపక్షాలకు చెందిన నేతలు తమకు తోచిన మార్గంలో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. దాదాపు 400 రోజుల పాటు ప్రజల్లో తిరిగేందుకు టీడీపీ నేత, మాజీ మంత్రి నారా లోకేశ్ సిద్ధమవుతున్నారు. జనవరి 2023 నుంచి సుమారు 400 రోజుల పాటు పాదయాత్ర చేయబోతున్నట్లు లోకేశ్ ప్రకటించారు. మేరకు లోకేశ్ పార్టీ వర్గాలతో మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో బాగా సర్క్యులేట్ అయ్యింది. తన తండ్రి చంద్రబాబు




ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లా కుప్పం నుంచి లోకేశ్ పాదయాత్ర ప్రారంభించబోతున్నారు. దాదాపు అన్ని జిల్లాలు (కొత్త జిల్లాలు) కలిసేలా పాదయాత్ర రూట్‌ని లోకేశ్ టీమ్ ప్రిపేర్ చేస్తున్నట్లు సమాచారం. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం దాకా లోకేశ్ పాదయాత్ర కొనసాగబోతోంది. ప్రతీరోజూ 20 నుంచి 30 కిలోమీటర్ల మేరకు నడిచేలా లోకేశ్ పర్యటన ఖరారవనున్నట్లు తెలుస్తోంది. పాదయాత్ర అమరావతి ఏరియా గుండా కొనసాగే తరుణంలో ఆ ప్రాంతం నుంచి రాజధాని తరలించే వైఎస్ జగన్ ప్రభుత్వ యత్నాలను ఎండగట్టేలా, ముఖ్యంగా మంగళగిరిలో తన ప్రాబల్యం పెంచుకునేలా లోకేశ్ కార్యాచరణ రూపొందించుకుం టున్నట్లు సమాచారం. ఇక ఓవైపు తాను నటిస్తున్న సినిమాలు పూర్తి చేస్తూనే ఇంకోవైపు రాష్ట్రంలో పర్యటనలు కొనసాగిస్తున్నారు పవన్ కల్యాణ్. ఇటీవల గుంటూరు జిల్లా ఇప్పటం రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల పరామర్శకు వెళ్ళిన పవన్ కల్యాణ్.. తన వాహన శ్రేణిని అనుమతించకపోవడంతో తన సోదరుడు చిరంజీవి గాడ్ ఫాదర్ సినిమాలో చేసిన విధంగా దాదాపు మూడు కిలోమీటర్లు నడిచి మరీ బాధితుల దగ్గరికి వెళ్ళారు. ఈ కార్యక్రమంతో పొలిటికల్ మైలేజీ రావడంతో దానికి కొనసాగింపుగా మరోసారి ఇప్పటం వెళ్ళారు పవన్ కల్యాణ్. ఇప్పటం బాధితులకు తనవంతు సాయంగా ఒక్కో కుటుంబానికి మూడు లక్షల రూపాయలను పంపిణీ చేశారు. ఇంకోవైపు టీడీపీ అధినేత చంద్రబాబు 'ఏం ఖర్మరా' అంటూ జనం మధ్యకు చొచ్చుకు వెళుతున్నారు. అయితే చంద్రబాబు ప్రస్తావిస్తున్న ఓ అంశం అందరినీ ఆలోచింప జేస్తోంది. మరోసారి ఓటమి పాలైతే 2024 ఎన్నికలే తనకు ఆఖరి ఎన్నికలు కావచ్చంటూ ఆయన చేస్తున్న ప్రకటన పలు రకాల ఇంటర్‌ప్రిటేషన్లకు అవకాశం ఇస్తోంది. చంద్రబాబు ప్రకటన తన వయస్సును దృష్టిలో పెట్టుకుని చేస్తున్నారా లేక దాని వెనుక సెంటిమెంటు రగిలించే వ్యూహమా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. చంద్రబాబు వయస్సు 72 ఏళ్ళు. 2024 ఎన్నికల నాటికి ఆయన వయస్సు 74 ఏళ్ళకు చేరుతుంది. చిన్నా చితక ఆరోగ్య సమస్యలు, పెద్దగా దురలవాట్లు లేని చంద్రబాబు ఇప్పటికీ యాక్టివ్‌గానే వున్నారు. కానీ 2024లో ఓటమి పాలైతే ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆయన వయస్సు 79 ఏళ్ళకు చేరుతుంది. సో.. ఆ వయస్సులో యాక్టివ్ పాలిటిక్స్ చేయడం ఒకింత కష్టమే. దానిని దృష్టిలో పెట్టుకునే చంద్రబాబు 2024లో ఓటమి పాలైతే తనకవే ఆఖరు ఎన్నికలన్న సెంటిమెంటును రగిలిస్తున్నారని పలువురు భావిస్తున్నారు. 2019లో విజయం సాధించిన తర్వాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దూకుడు పెంచారు. టీడీపీని నిర్వీర్యం చేసే వ్యూహాలు అమలు చేశారు. అదే క్రమంలో మరోసారి టీడీపీ ఓడిపోయి, పదేళ్ళపాటు జగన్ సీఎంగా వుంటే.. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఉనికి ప్రశ్నార్థంలో పడే అవకాశాలు న్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

చంద్రబాబు లెగసీని ఆయన తనయుడు లోకేశ్ చేజిక్కించుకోకపోతే ఆ పరిస్థితి జగన్ మోహన్ రెడ్డికి అనుకూలంగా పరిణమించే ఛాన్సెస్ బలంగా వున్నాయి. ఇది అంచనా వేయడం వల్లనే తన వ్యక్తిగత ఇమేజీ పెంచుకోవడంతోపాటు పార్టీ శ్రేణులకు చంద్రబాబు తర్వాత తాను బలమైన నేతగా ఎదుగుతానన్న భరోసా ఇచ్చేందుకే లోకేశ్ 400 రోజుల పాదయాత్రకు ప్లాన్ చేస్తున్నారని పలువురు విశ్లేషిస్తున్నారు. 2024లో జగన్‌ను గద్దె దింపేందుకు చంద్రబాబు సర్వశక్తులు ఒడ్డడం ఖాయమని ఆయన ప్రకటనలే చాటుతున్నాయి. టీడీపీ సింగిల్‌గా వైసీపీని ఓడించే సత్తా లేదని భావిస్తే విపక్షాల ఓట్లు చీలకుండా వుండేందుకు పవన్ కల్యాణ్‌తో జత కట్టే దిశగానూ చంద్రబాబు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకే విశాఖపట్నం ఉద్రిక్తత తర్వాత విజయవాడ చేరుకున్న పవన్ కల్యాణ్‌ను చంద్రబాబు అనూహ్యంగా కలిశారు. సంఘీభావం ప్రకటించారు. ప్రత్యర్థికి ప్రత్యర్థి తనకు సన్నిహితుడన్న ధోరణిలో చంద్రబాబు ముందుకు వెళుతున్నారు. అదే సమయంలో 2019లో విభేదించిన బీజేపీ నేతలను సైతం చంద్రబాబు కలుస్తున్నారు. ఆగస్టు నెలలో ఢిల్లీ వెళ్ళిన చంద్రబాబు మొహమాటం లేకుండా ప్రధాని మోదీతో కాసేపు మాట్లాడారు. ఇద్దరు పక్కకు వెళ్ళి మరీ ముచ్చటించుకున్నారు. నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ భేటీలో పాల్గొనేందుకు చంద్రబాబు వెళ్ళినపుడు ఈ పరిణామం చోటుచేసుకుంది. న్యూఢిల్లీలో డిసెంబర్ 5వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగే జీ20 సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు ఆహ్వానం అందింది. ఇందులో భాగంగా తెలుగుదేశం, వైఎస్సార్సీపీ అధినేతలైన చంద్రబాబునాయుడు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ ఇద్దరినీ కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగే ఈ కార్యక్రమంలో ఈ ఇద్దరు రాజకీయ ప్రత్యర్థులు ఒకే వేదిక పంచుకోబోతున్నారు. ఏపీలో రాజకీయం వేడెక్కుతున్న తరుణంలో ఇద్దరూ కలిసి ప్రధాని అధ్యక్షతన జరగనున్న కార్యక్రమంలో ఒకే వేదిక పంచుకోనుండటం ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ ఆసక్తి మాట కాస్త పక్కన పెడితే ఏడాది పాటు జీ20 గ్రూపునకు సారథ్యం వహిస్తున్న తరుణంలో ఏడాది కాలంపాటు పలు కార్యక్రమాల నిర్వహణకు నరేంద్ర మోదీ సర్కార్ సిద్ధమవుతోంది. దీనిపై చర్చించేందుకు దేశంలో గుర్తింపు పొందిన పార్టీల అధ్యక్షుల అభిప్రాయాలను తీసుకోవాలని మోదీ భావించారు. అందుకే డిసెంబర్ 5 భేటీని ఏర్పాటు చేశారు. అయితే, ఈ భేటీలో ప్రధాని మోదీతోపాటు పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ అగ్రనేతలు పాల్గొంటారు. దీనిని ఏపీలో రాజకీయ పార్టీల పునరేకీకరణకు చంద్రబాబు వినియోగించుకునే అవకాశాలు పుష్కలంగా వున్నాయి. ముఖ్యంగా బీజేపీకి దగ్గరయ్యేందు కు, ఏపీలో మూడు పార్టీల కూటమి రూపొందించేందుకు చంద్రబాబు ప్రాధాన్యతనివ్వ వచ్చని, ఆ దిశగా బీజేపీ నేతలతో సమాలోచనలు జరపవచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. డిసెంబర్ 5 భేటీ ఓ రకంగా ఏపీ పాలిటిక్స్‌లో గేమ్ ఛేంజర్ కావచ్చన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఏపీలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ఏడాదిన్నర కాలంలో ఎలాంటి మార్పులు జరిగి, 2024లో ఎలాంటి ఫలితాలు వస్తాయన్నది ఆసక్తి రేపుతోంది.

# ఏపీలో కాపు కాసేదెవరు...?

కాకినాడ, డిసెంబర్ 4: ఏపీలో ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది. ఇంకా ఏడాదిన్నర సమయం ఉన్నా కానీ ఇప్పటి నుంచే అధికార-విపక్షాలన్నీ ఎన్నికల సమరంలో గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నాయి. అందులో భాగంగా ఇప్పుడు 'కాపు' రాజకీయం మొదలైంది. ఎన్నికలు వస్తున్నాయంటేనే చాలు కొత్త కొత్త విషయాలు తెర మీదకి వస్తాయి. 2014 ఎన్నికల టైమ్ లో ప్రత్యేక హోదా కీలకంగా మారడంతో టీడీపీ అధికారాన్ని అందుకొని చంద్రబాబు కొత్త రాష్ట్రానికి తొలి సీఎం అయ్యారు. 2019 ఎన్నికల్లోనూ మళ్లీ ప్రత్యేకహోదానే పార్టీలకు ఆయువుపట్టుగా మారింది. అధికారాన్ని అందిస్తే ప్రత్యేకహోదా విషయంలో కేంద్రం వైఖరి మారుస్తామని వైసీపీ అధినేత జగన్ చెప్పడంతో ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారు. అయితే ఇప్పుడు 2024 అసెంబ్లీ ఎన్నికలకు ప్రత్యేకహోదా పక్కన పెట్టేసి రాజధాని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై అన్నిపార్టీలు దృష్టి పెట్టాయని భావించారు. కానీ ఇప్పుడు ఆ లిస్ట్ లో మరొకటి కూడా చేరింది. అదే కాపు ఓట్లు. ఏపీ రాజకీయాల్లో కాపు ఓటర్లు కీలకం. 15శాతం ఓటు బ్యాంక్ ఉండటంతో వీరి మద్దతు అన్ని పార్టీలకు అనివార్యమైంది. అయితే ఇప్పటి వరకు కాపులకు ఏ పార్టీ ఏం చేసిందన్న చర్చ మొదలైంది. గతకొన్నేళ్లుగా కాపు వర్గం రిజర్వేషన్ కోసం ఉద్యమాలు చేస్తోంది. అయితే ఇప్పటివరకు ఏ పార్టీ కూడా రిజర్వేషన్ కల్పించడంలో విజయం సాధించలేకపోయింది. 2017లో అప్పటి సీఎం చంద్రబాబు కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించినా కేంద్రం తిరస్కరించింది. వెనకబడిన తరగతుల కింద ఆతర్వాత జనరల్ కేటగిరిలోనూ 5 శాతం రిజర్వేషన్ కోసం టీడీపీ చేసిన ప్రయత్నాలకు సుప్రీంకోర్టు సైతం అడ్డుకట్టవేసింది. అప్పటి నుంచి కాపు రిజర్వేషన్ తీరని కలగా మారిపోయింది. ఇప్పుడు మళ్లీ ఆ అంశాన్నే హైలెట్ చేస్తోంది కాపు వర్గం. చంద్రబాబు ఓటమికి కాపురిజర్వేషన్ అమలు కాకపోవడం వల్లేనన్న టాక్ ఉంది. అందుకే ఇప్పుడు వారిని తమవైపు తిప్పుకునేందుకు చంద్రబాబు వ్యూహరచన చేస్తున్నారు. అందులో భాగంగానే కాపుసామాజిక వర్గానికి చెందిన జనసేన అధినేతని రంగంలోకి దింపారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో పవన్ కల్యాణ్ కాపు ప్రస్తావన తరచూ తీసుకురావడమే కాకుండా వైసీపీ కాపు నేతలను టార్గెట్ చేస్తూ విమర్శలు-ఆరోపణలకు దిగుతున్నారు. జగన్ సర్కార్ కాపు సామాజిక వర్గానికి ఏం చేసిందో చెప్పాలని కూడా నిలదీశారు. అంతేకాదు జనసేన పార్టీ కాపు వర్గాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్న వాదనలు కూడా ఉన్నాయి. అటు టీడీపీ ఇటు జనసేనే కాదు బీజేపీ కూడా కాపు ఓట్ల కోసం కుస్తీ పడుతోంది. గత ఎన్నికల్లో జగన్ కి మద్దతుగా నిలిచిన కాపు వర్గాన్ని ఈసారి తమవైపు తిప్పుకునేందుకు కాపు రిజర్వేషన్ని మళ్లీ తెరపైకి తెచ్చింది బీజేపీ. ఇప్పటికే ఆపార్టీ నేత కన్నాలక్ష్మీనారాయణ సీఎం జగన్ కి లేఖ కూడా రాశారు. విపక్షాలన్నీ కాపుజపం చేయడంతో అధికారపార్టీ అలర్ట్ అయ్యింది. ఇంతకుముందు ప్రభుత్వాలు చేయనివి జగన్ అధికారంలోకి వచ్చాక జరిగాయని గుర్తు చేస్తూ ఆపార్టీలోని కాపునేతలు జయహో బీసీ ఆత్మీయసమ్మేళనానికి పిలుపునిచ్చారు. కాపు నేస్తం పథకంతో మహిళలకు అందిస్తోన్న చేయూతతో పాటు అన్ని స్థాయిల్లోనూ కాపులకు ప్రాధాన్యం ఇస్తూ పదవులను కట్టబెడుతోన్న విషయాన్ని తెలిసేలా ఈ సమావేశంలో కాపు నేతలు వివరించనున్నారు. అంతేకాదు భవిష్యత్ లో కాపువర్గానికి జగన్ సర్కార్ ఏం చేయబోతోందన్న విషయాన్ని కూడా ప్రస్తావించనున్నారట. 2019ఎన్నికల్లో పశ్చిమగోదావరిజిల్లాలో 34 సీట్లు వైసీపీకి వచ్చాయంటే అందుకు కారణం కాపువర్గమేనన్న టాక్ ఉంది. అందుకే ఇప్పుడు ఆ ఓట్లని చీల్చేందుకు టీడీపీ-జనసేనలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని జగన్ సర్కార్ గుర్తించింది. దాన్ని అడ్డుకునేందుకే ఇప్పుడు జయహో బీసీ మహాసభని నిర్వహిస్తోందని రాజకీయవర్గాల్లో చర్చ. మరి ఈ సభ ఎవరికి అనుకూలంగా మారుతుందన్నది రానున్న ఎన్నికలు డిసైడ్ చేస్తాయి.




# అధికారం కోసం రాజన్న బిడ్డలు తహతహ..!

కడప, డిసెంబర్ 4:రాష్ట్రాలు వేరైయా మా దారులు ఒక్కటే. మా మాట కూడా ఒక్కటేనంటున్నారు ఆ అన్నాచెల్లెళ్లు. పార్టీలు వేరైనా తండ్రి ఆశయాల కోసం పనిచేస్తున్నామంటున్న ఆ అన్నాచెల్లెళ్లు మాది ఒంటరిపోరని రాజకీయ పార్టీలకే కాదు నేతలకు కూడా స్పష్టం చేస్తున్నారు. ఇంతకీ ఎవరా అన్నాచెల్లెళ్లు అంటే వైఎస్ జగన్.. వైఎస్ షర్మిల. ఏపీ సీఎం జగన్ ప్రతిపక్షాలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. సొంతంగా పార్టీ పెట్టుకున్నారు. ఒంటరిగానే పోరాడతానని మరోసారి స్పష్టం చేశారు. ఈ మాటల వెనక ఉన్న మ్యాటర్ ఏంటంటే 2019 ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఏపీలో




అధికారాన్ని అందుకున్న జగన్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాజకీయవేడి రోజురోజుకి పెరిగిపోతోంది. టీడీపీతో మొదలైన అధికారపార్టీ యుద్ధంలో ఇప్పుడు జనసేన, బీజేపీ , కమ్యూనిస్ట్ లు కూడా చేరారు. పదేపదే విపక్షాలన్నీ జగన్ అవినీతిని ఎత్తి చూపించడమే కాకుండా బీజేపీతో దొంగచాటుగా పొత్తుపెట్టుకుందని ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా టీడీపీ ఈ విషయంలో కాస్తంత దూకుడుగా వ్యవహరిస్తోంది. అవినీతి స్కాంల నుంచి తప్పించుకునేందుకు జగన్ మోదీతో చేతులు కలిపి ఏపీని నాశనం చేస్తున్నారని ఆరోపణలు చేస్తోంది.అటు జనసేన కూడా ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ విషయంలో వైసీపీ విఫలమైందని తిట్టిపోసింది. ఎందుకు మోదీని జగన్ నిలదీయడం లేదని ప్రశ్నించింది. ఏపీలో బీజేపీ-వైసీపీ తెరచాటున చేతులు కలిపాయని నిన్నగాక మొన్న కమ్యూనిస్ట్ నేత నారాయణ కూడా విమర్శించారు. ఇలా రోజురోజుకి విపక్షాల విమర్శలు తీవ్రస్థాయికి వెళ్లడంతో వైసీపీ అధినేత స్పందించారు. జగన్ పొత్తు ఎప్పుడూ ప్రజలతోనే ఉంటుందని, ఏ పార్టీతో కూడా ఉండదని స్పష్టం చేయడమే కాదు వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఒంటరిగా బరిలోకి దిగుతానని స్పష్టం చేశారు. విపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఆ దేవుని ఆశీస్సులు, ప్రజల మద్దతుతో మేనిఫెస్టోలో చెప్పిన పథకాలే కాదు చెప్పనవి కూడా అందజేస్తూ ఈ కరోనా క్లిష్ట సమయంలోనూ వాటిని కొనసాగిస్తున్నానని స్పష్టం చేశారు జగన్. ఇక ఆయన చెల్లెలు వైఎస్ షర్మిల కూడా తెలంగాణలో అధికారపార్టీతో తలపెడుతున్న విషయం తెలిసిందే. అంతేకాదు బీజేపీ బాణమంటూ టీఆర్ ఎస్ నేతలు చేస్తోన్న వ్యాఖ్యలపై ఘాటుగానే స్పందించారు. నాకంటూ సొంతంగా పార్టీ ఉందని, ఎవరి లబ్ది కోసమో నేను పార్టీలు పెట్టి, కుటుంబాన్ని వదిలి పాదయాత్రలు చేయాల్సిన అవసరం లేదన్నారు. అంతేకాదు పాదయాత్రలో ఈ పార్టీ ఆ పార్టీ అని అన్నీ పార్టీలను ఏకి పారేస్తుంది విమర్శలతో. టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఘాటుగా విమర్శిస్తోంది. తండ్రి వైఎస్ సంక్షేమపాలన తిరిగి తెలంగాణలో తీసుకురావడమే తన లక్ష్యమని అందుకోసమే పార్టీ పెట్టి ప్రజల మధ్యనే ఉంటున్నానని చెప్పుకొచ్చారు. అవినీతిని ప్రశ్నిస్తే రెచ్చగొట్టినట్టేనా అని ప్రశ్నిస్తున్నారు. ఆడబిడ్డనని చులకనగా చూసినా, మాట్లాడినా ఊరుకునేది లేదని వార్నింగ్ ఇస్తూనే షర్మిల కేరాఫ్ తెలంగాణ గడ్డా.. ప్రజలే నా అడ్డా అని సమరశంఖం పూరిస్తోంది. ఇలా అన్నాచెల్లెళ్లిద్దరూ ఒక్క మాటతో రాజకీయప్రత్యర్థులకు తమదైన స్టైల్లో వార్నింగ్ ఇవ్వడం విశేషం.



## భాయ్ తో వెంకీ మల్టీస్టారర్ అంతేగా..!

కండల హీరో సల్మాన్ ఖాన్ బ్యాక్ టు బ్యాక్ చిత్రాలతో క్షణం తీరిక లేకుండా ఉన్నాడు. 2023లో అతడు నటించిన భారీ చిత్రాలు విడుదల కానున్నాయి. భారీ యాక్షన్ ఎంటర్ టైనర్లు.. టైగర్ 3 .. కిసీ కా భాయ్ కిసీ కా జాన్ చిత్రాల కోసం భాయ్ అభిమానులు ఎంతో ఉత్సుకతతో వేచి చూస్తున్నారు. కిసీ కా భాయ్ కిసీ కా జాన్ 2023 ఈద్ రోజున థియేటర్లలోకి రానుందని ప్రకటిస్తూ ఇటీవల ఒక చిన్న వీడియో ద్వారా వెల్లడించారు. ఈరోజు సల్మాన్ ఖాన్ తన ట్విట్టర్ లో ఈ సినిమా షూటింగ్ పూర్తయిం దని ప్రకటించారు. సల్మాన్ పొడవాటి జుట్టు -ట్రెండీ కాస్ట్యూమ్స్ తో స్టైలిష్ చిత్రాన్ని షేర్ చేసాడు. ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ ఇందులో ప్రత్యేక అతిథి పాత్రలో కనిపించనున్నారు. పూజా హెగ్డే కథానాయిక. ఫర్హాద్ సామ్జీ



దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో ఒలింపిక్స్ విజేత బాక్సర్ విజేందర్ సింగ్ .. జగపతిబాబు కూడా నటించారు. సల్మాన్ ఖాన్ ఫిలింస్ పతాకంపై అత్యంత భారీ బడ్జెట్ తో ఈ చిత్రం తెరకెక్కింది.

అలనాటి నాయికతో భాయ్ మళ్లీ..!


దాదాపు 32 ఏళ్ల ప్రేమ తర్వాత నాటి మేటి కథానాయిక రేవతితో సల్మాన్ రీయునైట్ అవుతున్నారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఈ కలయిక ఆసక్తిని పెంచుతోంది. అయితే యాక్షన్ ఎంటర్ టైనర్ టైగర్ 3లో రేవతి పాత్ర గురించిన వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. ఈ వెటరన్ నటి పాత్రలో బిగ్ సర్ ప్రైజ్ ఉంటుందని ట్విస్టును రివీల్ చేస్తుందని కూడా టాక్ వినిపిస్తోంది. ఒకసారి సల్మాన్ - రేవతి జంట గతంలోకి వెళితే.. లవ్ అనే 1991 క్లాసిక్ మూవీలో నటించారు. లవ్ (1991) విడుదలై 30 సంవత్సరాలు దాటింది. అయితే ఇది ఎప్పటికీ ప్రేక్షకులకు గుర్తుండిపోయే క్లాసిక్ గా నిలిచింది. ముఖ్యంగా ఈ చిత్రంలోని సాథియా తూనే క్యా కియా పాటను ఎప్పటికీ మరువలేరు. లవ్ చిత్రంతోనే రేవతి బాలీవుడ్ లో అరంగేట్రం చేసింది. సల్మాన్ లాంటి స్టార్ సరసన తనకు తొలి అవకాశం. ఈ చిత్రానికి సురేశ్ కృష్ణ దర్శకత్వం వహించారు. 1991 భారతీయ హిందీ-భాషా శృంగార చిత్రంగా వీకీలోను ఇది రికార్డులకెక్కింది. ఇది తెలుగు సినిమా ప్రేమ (1989)కి రీమేక్. ప్రేమలో వెంకటేష్ సరసన రేవతి నటించింది. అయితే యాధృచ్ఛికం గా రేవతి తిరిగి వెంకీ- సల్మాన్ లతో కలిసి నటిస్తుండడం ఆసక్తికరం. ప్రేమ (తెలుగు) సినిమా రిలీజ్ హక్కులను షారూఖ్ ఖాన్ కి చెందిన రెడ్ చిల్లీస్ ఎంటర్ టైన్ మెంట్ సొంతం చేసుకుని రీమేక్ చేసింది. అప్పటికి సల్మాన్ ఖాన్ వరుసగా ఆరు హిట్లు కొట్టి కెరీర్ 7వ సినిమా గా వచ్చిన లవ్ తో యావరేజ్ విజయాన్ని అందుకున్నాడు.

## ప్రభాస్ ఫ్యాన్స్ ని షాక్ కు గురిచేస్తున్న మారుతి!



క్రేజీ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ క్రేజీ సినిమాలు చేస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో ప్రస్తుతం ప్రభాస్ మూడు సినిమాల్లో నటిస్తున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ తో కలిసి చేస్తున్న తొలి మైథలాజికల్ డ్రామా ఆదిపురుష్ ని టి సిరీస్ వారు అత్యంత భారీ స్థాయిలో నిర్మించారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. గ్రాఫిక్స్ మరీ దారుణంగా వుండటం.. టీజర్ ని నెటిజన్ లు ట్రోల్ చేయడంతో మళ్లీ వీఎఫ్ ఎక్స్ వర్క్ మొదలు పెట్టారు. దీనితో పాటు కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తో సలార్ చేస్తున్నాడు. ఈ క్రేజీ మూవీ షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఇక నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో టైమ్ ట్రావెల్ కథగా ప్రాజెక్ట్ కె రూపొందుతున్న విషయం తెలిసిందే. దాదాపు రూ. 500 కోట్ల బడ్జెట్ తో ఈ మూవీని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. బాలీవుడ్ క్రేజీ హీరోయిన్ లు దీపికా పదుకోన్ దిషా పటానీ హీరోయిన్ లుగా నటిస్తుండగా బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇదిలా వుంటే అభిమానులకు షాకిస్తూ ప్రభాస్ మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం తెలిసిందే మారుతి డైరెక్షన్ లో ప్రభాస్ ఓ కామెడీ హారర్ థ్రిల్లర్ ని చేస్తున్నాడు. ఫ్యాన్స్ మారుతితో సినిమా రిస్క్ అని వారించినా అభిమానులకు షాకిస్తూ ప్రభాస్ మారుతి డైరెక్షన్ లో సినిమాని అంగీకరించడం.. రీసెంట్ గా ఆ ప్రాజెక్ట్ ని మొదలు పెట్టడం తెలిసిందే. ఇందులో ప్రభాస్ కు జోడీగా ముగ్గురు హీరోయిన్ లు నటిస్తున్నారు.

## మరో దర్శకుడికి పవన్ బిగ్ షాక్ ఇచ్చినట్టేనా?



పవర్స్టార్ పవన్ కల్యాణ్ మూడున్నరేళ్ల విరామం తరువాత మళ్లీ 'వకీల్ సాబ్' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అనిపించుకోవడంతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. 'వకీల్ సామ్' మూవీని బాలీవుడ్ హిట్ ఫిల్మ్ 'పింక్' ఆధారంగా చేసిన పవన్ తన తదుపరి ప్రాజెక్ట్ కోసం కూడా మరో రీమేక్ మూవీనే ఎంచుకోవడం గమనార్హం. మలయాళంలో సూపర్ హిట్ అయిన 'అయ్యప్పనుమ్ కోషియుమ్' ని తెలుగులో రీమేక్ చేసిన విషయం తెలిసిందే. 'భీమ్లానాయక్' పేరుతో రీమేక్ అయిన ఈ మూవీకి సాగర్ కె. చంద్ర దర్శకత్వం వహించాడు. త్రివిక్రమ్ మాటలు స్క్రీన్ ప్లే అందించగా సితార ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ నిర్మించాడు. రానా కీలక పాత్రలో నటించిన ఈ మూవీ ఈ ఏడాది ఫిబ్రవరిలో విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ మూవీ తరువాత పవన్ నుంచి 'హరి హర వీరమల్లు' వస్తుందని అంతా ఆశించారు కానీ వరుస రాజకీయ సమావేశాల కారణంగా ఈ మూవీ షూటింగ్ నానాటికీ ఆలస్యం అవుతూ వస్తోంది. క్రిష్ డైరెక్ట్ చేస్తున్నఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. పవన్ పాల్గొనగా ఇటీవల కీలక సన్నివేశాలని చిత్రీకరించారు. పవన్ కల్యాణ్ రాజకీయ మీటింగ్ లని బట్టి అందుబాటులో వున్న సమయంలో ఈ మూవీ షూటింగ్ ని జరుపుతున్నారు. ఈ మూవీని 2023 వేసవిలో విడుదల చేయాలని దర్శకుడు నిర్మాత ప్లాన్ చేస్తున్నారు. అందు కోసం షూటింగ్ ని పరుగులు పెట్టిస్తున్నారు.

## ఐటమ్ సాంగ్‌కు రష్మిక సూటయ్యేనా అసలు?


ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పాన్ ఇండియా వండర్ 'పుష్ప'. సుకుమార్ తెరకెక్కించిన ఈ మూవీ వరల్డ్ వైడ్ గా సంచలనాలు సృష్టించిన విషయం తెలిసిందే. ఇందులో హీరోయిన్ శ్రీవల్లిగా నటించిన రష్మిక మందన్న ఉత్తరాదిలోనూ భారీ క్రేజ్ని సొంతం చేసుకుని బ్యాక్ టు బ్యాక్ క్రేజీ ఆఫర్లని సొంతం చేసుకుంది. క్రేజీ ప్రాజెక్ట్ లలో టాప్ హీరోయిన్ ల జాబితాలో చేరిపోయింది కన్నడ సోయగం.. నేషనల్ క్రష్ రష్మిక మందన్న. బిగ్ బి అమితాబ్ బచ్చన్ తో కలిసి నటించిన 'గుడ్ బై' సినిమాతో బాలీవుడ్ లోనూ పాగవేసింది. ప్రస్తుతం రష్మిక హిందీలో రెండు క్రేజీ సినిమాల్లో రటిస్తూ బిజీ బిజీగా గడిపేస్తోంది. అంతే కాకుండా తెలుగులో అల్లు అర్జున్ తో కలిసి 'పుష్ప' సీక్వెల్ 'పుష్ప 2'లోనూ తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ నటిస్తున్న 'వారసుడు' మూవీలోనూ నటిస్తోంది. విజయ్ హీరోగా వంశీ పైడిపల్లి తెరకెక్కిస్తున్న 'వారసుడు' తమిళ తెలుగు భాషల్లో పొంగల్ కానుకగా జనవరి 12న అత్యంత భారీ స్థాయిలో రిలీజ్ కు సిద్ధమవుతోంది. ఇప్పటికే చిత్ర బృందం ప్రమోషన్స్ ని ప్రారంభించేశారు. రీసెంట్ గా విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ 'రంజితమే'.. నెట్టింట వైరల్ గా మారి యూట్యూబ్ లో ట్రెండ్ అవుతూ మిలియన్ ల వ్యూస్ ని రాబడుతూ విజయవంతంగా దూసుకుపోతోంది. త్వరలో సెకండ్ సింగిల్ ని రిలీజ్ చేయబోతున్నారు. ఇదిలా వుంటే రష్మిక మందన్నని ప్రత్యేక సీంగ్ కోసం సూపర్ స్టార్ మహేష్ బాబు నటిస్తున్న SSMB28 కోసం అడుగుతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. త్రివిక్రమ్ డైరెక్షన్ లో మహేష్ ఓ భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ చేస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ షెడ్యూల్ తరువాత మహేష్



మదర్ మృతి చెందడంతో రెగ్యులర్ షూటింగ్ కి బ్రేకిచ్చారు. ఆ తరువాత సూపర్ స్టార్ కృష్ణ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ మూవీ రెగ్యులర్ షూట్ కి మరింత గ్యాప్ ఏర్పడే అవకాశం వుందని వార్తలు వినిపించాయి. అయితే త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ని ప్రారంభించబోతున్నారని ముందు అనుకున్న కథలలో భారీ మార్పులు జరగడంతో ఫ్రెష్ షెడ్యూల్ ని మొదలు పెట్టడానికి త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇక స్టోరీ మారడంతో కీలక పాత్ర కోసం సీనియర్ హీరోయిన్ శోభనని ఫైనల్ చేసుకుంటున్నారని అంతే కాకుండా క్రేజీ హీరోయిన్ రష్మిక తో ఓ ప్రత్యేక సాంగ్ కి కూడా ప్లాన్ చేస్తున్నారని అంటున్నారు. అయితే ఈ ప్రత్యేక గీతం కోసం రష్మిక మందన్న భారీగా డియాండ్ చేస్తోందని కోట్లు అడుగుతోందని నెట్టింట ఓ వార్త వైరల్ అవుతోంది.

## లేజీ డాన్సర్ లుంగీ డాన్స్ ఎలా చేస్తాడో?

బాలీవుడ్ లో లేజీ డాన్సర్ ఎవరైనా ఉన్నారా? అంటే ఠక్కున సల్మాన్ ఖాన్ పేరు గుర్తొస్తుంది. బాడీని ఎంత ఫిట్ గా ఉంచినా డాన్సులు చేయాల్సి వచ్చే సరికి సల్మాన్ చాలా ఇబ్బంది పడిపోతుంటాడు. అతనితో స్టెప్పులు వేయించడానికి కొరియోగ్రాఫర్లు నానా తంటాలు పడుతుంటాడు. షారుక్ ఖాన్ లా.. అమీర ఖాన్ లా... హృతిక్ రోషన్ లా శరీరాన్ని అంత ఈజీగా కదపలేరు. సిక్స్ ప్యాక్ బాడీ అయినా ఆ ఎనర్జీ డాన్సుల్లో మిస్ అవుతుంటుంది. ఈనేపథ్యంలో సల్మాన్ ఖాన్ భారీ సాహసానికే పూనుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన కథానాయకుడిగా 'కిసీకా భాయ్..కిసీ కా జాన్' చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది ఈద్ కానుకగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కూడా పూర్తయింది. ఇటీవలే సల్మాన్ పై చిత్రీకరించిన పాట సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని యూనిట్ ధీమా వ్యక్తం చేస్తుంది. ఈ పాటలో సల్మాన్ లుంగీ డాన్స్ తో అలరిస్తారని సమాచారం. అయితే ఈ లుంగీ డాన్స్ సల్మాన్ ఎలా చేసాడన్నదే? ఆసక్తికరం. సాధారణ డాన్సులు చేయడమే భాయ్ కి కష్టమైన పని. అలాంటింది లుంగీలో సిగ్నేచర్ స్టెప్పులు వేయడం అంటే ఆయన పెద్ద సాహసం చేసినట్లే భావించాలి. మరి భాయ్ లుంగీ డాన్స్ ఎలా ఉంటుందన్నది రిలీజ్ తర్వాత తేల్తుంది. ఇలాంటి లుంగీ డాన్సుల్లో ఇరగదీయడం మాత్రం బాలీవుడ్ లో షారుక్ ఖాన్కి ..టాలీవుడ్ లో



చిరంజీవికి మాత్రమే చెల్లింది. ఆ ఇద్దరు లుంగీ కట్టి బరిలోకి దిగారంటే మాస్ ఆడియన్స్ లో పూనకాలు తన్నుకొచ్చేస్తాయి. 'చెన్నై ఎక్స్ ప్రెస్' ని ఒక్క లుంగీ డాన్స్ తోనే షారుక్ ప్రేక్షకుల్ని ఫిదా చేసారు. లుంగీ డాన్సు కోసమే రిపీటెడ్ ఆడియన్స్ ఉన్నారు. ఇక చిరంజీవి మాస్ లుంగీ డాన్స్ అంతకు మించి హైలైట్. ఆయన ఇప్పటికే చాలా సినిమాల్లో ఆ తరహా స్టెప్పులతో అలరించారు. మరి భాయ్ బద్ధకాన్ని వదిలేసి ఆ లెగస్సీని అందుకునేలా పెర్ఫార్మెన్స్ ఇస్తాడా? అన్నది చూడాలి.

## నాకు తెలిసిన జక్కన్న ప్రపచమంతా తెలియాలి: ఎన్టీఆర్

ఇండియన్ స్పీల్ బర్గ్ రాజమౌళి వండర్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాలా? ప్రపంచ దేశాలే అతని చిత్రాలకు దాసోహం అవుతున్నాయి. బాహుబలి,ఆర్ ఆర్ ఆర్ లాంటి చిత్రాలు ప్రపంచ వ్యాప్తంగా అతనికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. ఆర్ ఆర్ ఆర్ తో అస్కార్ రేసులోనూ నుంచున్నారు? అంటే రాజమౌళి ఖ్యాతి గురించి చెప్పేదే ముంది? ఇండియాలో ఏ దర్శకుడికి ఇది సాధ్యం. భారత్ తరుపున నామినేట్ చేయకపోయినా.. జనరల్ క్యాటగిరీ విభాగంలో ఆస్కార్ ఎగరేసుకురావాలని అమెరికాలో మంతనాలు జరుపుతున్నారు. ఈ క్రమంలో హాలీవుడ్ దిగ్గజాలతోనే సమావేశమవుతున్నారు. వ్యక్తిగతంగా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇలా ఒకటేంటి భవిష్యత్ లో రాజమౌళి మరిన్ని అద్భుతాలు చేస్తారు? అనడంలో ఎలాంటి సందేహం లేదు. దర్శకుడిగా తాను ఎదగడమే కాదు.. ఇండియానే గర్వపడేలా చేస్తాడు అనడంలో అతిశయోక్తి లేదు. న్యూయార్క్ ఫిల్మ్ క్రిటిక్స్అవార్డుల్లో..బెస్ట్ డైరెక్టర్ గా రాజమౌళి అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో అన్ని భాషల నుంచి జక్కన్నకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు వెల్తున్నాయి. బాలీవుడ్



దిగ్గజాలు సైతం జక్కన్నని ప్రశంసించకుండా ఉండలేకపోతున్నారు. ఇక టాలీవుడ్ నుంచైతే చెప్పాల్సిన పనిలేదు. తాజాగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడా స్పందించారు. ప్రపంచ వ్యాప్తంగా మరింత కీర్తిని పొందే మీ ప్రయాణంలో ఇది ఆరంభం మాత్రమే. మీ గురించి నాకు ఏమి తెలుసో.. అది ప్రపంచమంతా తెలుసు కోవాల్సిన సమయం ఇది అని పోస్ట్ చేసారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. రాజమౌళి అభిమాన హీరో ఎన్టీఆర్ అన్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ లో ఎంత మంది నటులున్నా? రాజమౌళి అభిమానించే ఒకే ఒక్క హీరో అతను. టైగర్ లో ఎదో సమ్ థింగ్ స్పెషల్ ఉందని..దానికి ఎప్పుడో కనెక్ట్ అయిపోయాను అని జక్కన్న ప్రతీసారి చెబుతుంటారు. ఈ విషయంలో ఎన్టీఆర్ చాలా లక్కీ అనే చెప్పాలి. దేశం గర్వించదగ్గ దర్శకుడు అభిమాన హీరో తారక్ అవ్వడం నిజంగా గొప్ప విషయమే కదా.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com